ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 21, 2026 | సంపుటి - 22 | సంచిక 119 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




సినిమా టిక్కెట్ రేట్లు పెంపుదలపై
## హైకోర్టు ఆగ్రహం
**హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆనంద్‌కు నోటీసులు**

సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాకు టికెట్ రేట్లు పెంచుకునేందుకు హోం శాఖ జారీ చేసిన మెమోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. 2

జాతీయ గీతాలాపనకు
## నిరాకరణ
**తమిళ అసెంబ్లీ నుంచి నిష్క్రమించిన గవర్నర్**



తమిళనాడు శాసనసభ సమావేశంలో తన ప్రసంగాన్ని చదవకుండానే గవర్నర్ ఆర్.ఎన్.రవి నిష్క్రమించారు. ఈ ఏడాది శాసనసభ తొలి సమావేశం మంగళవారం ప్రారంభం కాగా తన ప్రసంగాన్ని చదవకుండానే ఆయన వాకౌట్ చేశారు. 2

## భైంసాలో ఘోర రోడ్డు ప్రమాదం
**కారును ఢీకొన్న కంటెయినర్**
**ప్రమాదంలో నలుగురు దుర్మరణం**



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భైంసా బస్ డిపో సమీపంలో కారు` కంటైనర్ లారీ ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. 2



## ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం
**ఐదు నిముషాల ఆలస్యానికి బోర్డు ఆమోదం**

ఇంటర్ వార్షి క పరీక్షలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని ఇంటర్‌బోర్డు నిర్ణయించింది. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించాలని నిర్ణయం తీసుకున్నది. ఇదే నిబంధన నిరుడు అమలుకాగా, ఈసారి అమలు చేయనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ వార్షి క పరీక్షలు జరుగనున్నాయి. 9లక్షలకు పైగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. 2

ప్రశాంతంగా ముగిసిన
## టెట్ పరీక్షలు
30న కీ విడుదల చేయనున్నట్లు వెల్లడి




చలాన్ల వసూళ్ల కోసం
## వేధించొద్దు
**ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, నినాదం:**

వాహన చలాన్లపై వాహనదారులను వేధింపులకు గురి చేయవద్దని ట్రాఫిక్ పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది. వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదంది.



2

తెలంగాణ రైజింగ్‌లో
# భాగస్వామ్యం అవ్వండి

- 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్నదే మా సంకల్పం
- పారిశ్రామికాభివృద్ధికి అవకాశాలు పుష్కలం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- పెట్టుబడులు పెట్టండి... రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోండి
- "ఇండియా పెవిలియన్" ప్రారంభోత్సంలో దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు
- ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్ ఆసక్తి
- హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ

**దావోస్, జనవరి 20, (నినాదం):**

"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి "తెలంగాణ రైజింగ్"లో భాగస్వామ్యం కావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.

తరువాయి 2లో..




## ఇసుకాసురుల చెరలో గ్రావిటీ కెనాల్..!

- నిబంధనలకు తిలోదకాలు
- ప్రశ్నార్థకమవుతున్న కెనాల్ భవిష్యత్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహాదేవపూర్ జనవరి 20, (నినాదం):**

గత ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని గ్రావిటీ కెనాల్ ఇసుకాసురుల చెరలో చిక్కి విలవిలలాడుతుంది. ఇసుక మాఫియా సాగిస్తున్న అక్రమ రవాణా దాటికి ఈ కెనాల్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. నిబంధనలు బేఖాతర్ చేస్తూ నిత్యం వందలాది ఇసుక లారీలు కెనాల్ నుంచి వెళుతుండటంతో రైతాంగానికి వరప్రదాయినిగా ఉండాల్సిన కెనాల్ విధ్వంసానికి గురవుతుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం నుండి అన్నారం సరస్వతి బ్యారేజ్ కు కనెక్టివిటీ కెనాల్ ను నిర్మించారు. కాగా ఈ కెనాల్ ను ఇసుకాసురులు రోడ్డు మార్గంగా భావిస్తూ ఇసుక లారీలను నడిపిస్తూ కెనాల్ ధ్వంసానికి పాల్పడుతున్న ఇరిగేషన్ శాఖ తమకేమీ సంబంధం లేనట్లు వ్యవహరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.



2

# దావోస్‌లో తెలంగాణ బృందం బిజీ

**ప్రపంచ ఆర్థిక సదస్సుకు సిఎం రేవంత్ | జ్యూరిక్ చేరుకున్న రేవంత్‌కు ప్రవాసుల ఘనస్వాగతం**

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బృందం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో సీఎంకు ప్రవాస తెలంగాణ వాసులు ఘనస్వాగతం పలికారు. జ్యూరిక్ నుంచి రేవంత్ బృందం దావోస్‌కు వెళ్లనుంది. అక్కడ నాలుగురోజుల పాటు సమావేశాల్లో పాల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు.

**సమావేశాల్లో సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్,జనవరి20(నినాదం):**

తెలంగాణ రైజింగ్ 2047' రోడ్ మ్యాప్‌తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను రేవంత్ వారికి వివరించనున్నారు. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సు`2026లో పాల్గొనేందుకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం .. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం ప్రతినిధి బృందానికి జ్యూరిక్ విమానాశ్రయంలో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. దావోస్ సదస్సులో మొదటి రోజు వివిధ రంగాలకు చెందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో జరిగే సమావేశంల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. తెలంగాణ రైజింగ్`2047 రోడ్ మ్యాప్‌ను ఈ ఆర్థిక సదస్సులో పారిశ్రామికవేత్తలకు ఈ సీఎం ప్రతినిధి బృందం వివరించనుంది.

తరువాయి 2లో..





2

భారత్ ఫ్యూచర్ సిటీ
## అభివృద్ధికి తోడ్పాటు

- బిజెపి కొత్త సారథిగా నితిన్ నబిన్ సిన్హా
- పార్టీ కార్యాలయలంలో అధ్యక్ష బాధ్యతలు స్వీకరణ
- హాజరైన ప్రధాని మోడీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్, గడ్కరీ
- సామాన్య కార్యకర్తకు అత్యున్నత స్థానానికి ఎదగడం బిజెపిలోనే సాధ్యం
- వివిధ అంశాలపై నితిన్ భావోద్వేగ ప్రసంగం
- నా బాస్ నితిన్ నబిన్ అంటూ మోడీ చమత్కారం

ప్రజాస్వామ్యానికి సవాళ్లు
# విసురుతున్న కార్పొరేట్ శక్తులు

- సరికొత్త సందేశాన్ని ఇచ్చిన సాయుధ పోరాటం
- లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యత
- సిపిఐ జాతీయ సెమినార్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

**ఖమ్మం, జనవరి 20(నినాదం):**

ప్రజాస్వామ్యానికి కార్పొరేట్ శక్తులు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల చేతిలో బంధీగా మారిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని లబ్ది పొందేందుకు కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఖమ్మం ఎస్‌ఆర్ గార్డెన్స్లో జరిగిన సెమినార్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

తరువాయి 2లో..




# సిట్టు.. లట్టు.. పొట్టుకు భయపడం

- సిట్ ఎన్నిసార్లు పిలిచినా వెళ్తాం • ఫోన్ ట్యాపింగ్‌లో నిరాధార ఆరోపణలు
- సింగరేణి వ్యవహారంతో దృష్టి మరల్చే కుట్ర
- దాదాపు 7 గంటలపాటు ప్రశ్నించిన సిట్
- మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి20(నినాదం):**

కేసులు, అరెస్టులు మాకు కొత్త కాదని.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిట్టు, లట్టు, పొట్టుకు మేం భయపడమని.. సిట్ ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వెళ్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నాపై నిరాధార ఆరోపణలు చేశారని.. విచారణ పేరుతో సమయం వృధా చేశారని అన్నారు.

తరువాయి 2లో..




ఫోన్ ట్యాపింగ్
## దోషులకు శిక్ష తప్పదు
**చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే డ్రామాలు**
**కెటిఆర్, హరీష్ రావుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్**

**కామారెడ్డి, నినాదం:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతటి వారున్నా శిక్ష తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరున్నా విచారణ జరుగుతుందని అన్నారు. ఈ కేసుపై ఆయన స్పందించారు. సిట్ విచారణపై హరీశ్ రావు, కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ మండిపడ్డారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు అతిపెద్ద నేరమని వ్యాఖ్యానించారు. టెలిగ్రాఫ్ చట్టానికి తూట్లు పొడుస్తూ తమ ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు.



2

# పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు కృషి

5 విశాఖ

పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
క్యాంటం కంప్యూటింగ్ సెంటర్ పై ఐబీఎం సీఈవోతో చర్చ
మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు
యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు బిజీగా ఉన్నారు. దావోస్ పర్యటనలో చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొన్నారు. దావోస్‌లో చంద్రబాబు స్పెషల్ అట్రాక్షన్గా నిలిచారు. గతంలో తనతో ఉన్న ఉన్న పరిచయాలతో ఆయన పలు కంపెనీల ప్రతినిధులతో వెంటవెంటనే చర్చలు మొదలు పెట్టారు. పెట్టుబడులే లక్ష్యంగా వివిధ సంస్థల అధినేతలతో భేటీ వరుస భేటీలు అయ్యారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
21 జనవరి 2026






### ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న
## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, జనవరి 20 ( నినాదం):**

మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ది పొందిన రెడ్డి మహేష్, రవళి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రతతో పాటు సామాజిక గౌరవం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాద్, ఏపీఓ సీతారామయ్య, హౌసింగ్ ఏఈలు ఉదయ్ కిరణ్, ఉదయ్ కుమార్, ఐటిడిఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే పార్టీ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఆవుల రవి, తూము పెద్ద రాఘవులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

### రాబోయే ఎన్నికలు
# ప్రశాంత వాతావరణంలో జరగాలి

**అరైవ్ అలైవ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి: నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య**

**రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రజలలో అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో మంగళవారం నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై చర్చించారు. రాబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.**

**- నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం)**



ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారిచేసారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలియజేసారు. అలాగే పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్, నాన్ గేవ్ కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జీషీటు వరకు ప్రతి విషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని తెలిపారు. పోక్సో, గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీటు దాఖాలు చేయాలన్నారు. ప్రతీ అధికారికి సి.సి.టి.ఎన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసు లతో పాటు చాలా కాలంగా ఉన్న పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం వలన కేసుల సంఖ్య తగ్గించే విధంగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తూ సత్వరన్యాయం చేసేలా కృషి చేయాలనన్నారు. గ్రామ పోలీస్ అధికారులు (వి.పి.ఓ) ప్రతీ రోజు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమవుతు నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సి.సి కెమెరాల ప్రాముఖ్యత అవగాహణ కల్పిస్తూ కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగం పై విద్యార్థులకు ప్రజలకు అవగాహణ కల్పించాలనన్నారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లయితే 1930 కాల్ చేసి లేదా ఎన్.సి.ఆర్.పి https://www.cybercrime.gov. పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లుగా గుర్తించి సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతు ఉండే లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటి ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, త్రిబల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహణ కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా పాతనేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమరవాణ, క్రయవిక్రయాల పైన, జూదం, పి.డి.యస్. రైస్ అక్రమ రవాణలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిపిటెడుగా ఇలాంటి నేరాలకు పాల్పడేవారి పై PD యాక్టు కోసం పంపాలని ఆదేశాలు జారిచేశారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి.బస్వారెడ్డి, నిజామాబాద్ ఎ.సి.పి రాజ వెంకట్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర్ రావు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య, నిజామాబాద్ డివిజన్ సి.ఐలు, ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### గణతంత్ర దినోత్సవ వేడుకలకు
## రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**అధ్యక్షురాలుకు, సమాచారం అందించకుండా గదులు కిరాయికి ఇవ్వరాదు**

**భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం అధ్యక్షురాలు వెల్లడి**

**ఆర్మూర్, జనవరి 20 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లో గల భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం వ్యవస్థాపకులు బద్దం నరసారెడ్డి సతీమణి బద్దం సునీత రెడ్డి నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు ఏనుగు కిషన్, సలహాదారులు రేంజర్ల గంగారాం, బి.జీ.గంగారం, డాక్టర్ గంగారాం, జనరల్ సెక్రెటరీ సుంకేట్ రవి, జాయింట్ కార్యదర్శి ఖ్యాతం మైపాల్, దేవి దాస్ లు మంగళవారం రోజున భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 26న భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం కార్యాలయం ముందు నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి, భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం పరిధిలోని ఆయా గ్రామాల జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని రైతులకు అధ్యక్షురాలు, కార్యవర్గ సభ్యులు పిలుపునిచ్చారు. భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం ముందు గల ప్రాంతంలో కాంప్లెక్స్ గదులు నిర్మిస్తున్నారని, కాంప్లెక్స్ గదుల నిర్మాణంలో గాని, చేస్తున్న కార్యక్రమాలపై గాని అధ్యక్షురాలికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కనీసం విచారించకుండా చేపట్టడం సరికాదని ఆమె అన్నారు. భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం ఏర్పాటు చేసింది రైతుల మేలుకోసమేనని, సంఘం కొరకు తాను ఏమైనా చేయడానికి, అన్ని వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నానని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా కాంప్లెక్స్ గదులను అధ్యక్షురాలు అనుమతి లేకుండా ఎవరికి అద్దెకు ఇవ్వవద్దని భీమ్గల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం అధ్యక్షురాలు బద్దం సునీత రెడ్డి నర్సారెడ్డి, వ్యవసాయదారుల సంఘం కార్యవర్గ సభ్యులు తెలియజేశారు. ఈ సమావేశం లో పాల నరసయ్య, పలువురు రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

**మధిర మున్సిపాలిటీలో**
**నేడు పదివేల చీరల పంపిణీ**
**ఏడాదిలో మధిర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మధిర, ఫిబ్రవరి 20 (నినాదం):**

మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ వార్డులో మహిళా స్వయం సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. తదుపరి 17వ వార్డులో డివిజన్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటి మహిళకు తెలంగాణ ప్రభుత్వం చీరలు ఇవ్వవలసిందే అని భట్టి విక్రమార్క గారు ఆదేశాలు జారీ చేసినారు కనుక ప్రతి ఒక్క మహిళ ఈ చీరను ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, డివిజన్ సభ్యులు ఐదుగురు ఎస్ కే రహీం, పెద్దుర్తి రాంప్రసాద్, అప్పన్న శ్రీనివాసరావు, మల్లెల రాజ సులోచన, వెంపటి నాగమణి పాల్గొన్నారు.





# విద్యతోపాటు క్రీడల్లో సైతం యువత రాణించాలి



**వేపకుంట్ల గ్రామ సర్పంచ్ రమాదేవి**

**ఖమ్మం, జనవరి 20 (నినాదం):**

విద్యతోపాటు క్రీడల్లో యువత పాల్గొని దేశానికి పేరు తేవాలని వేపకుంట్ల గ్రామ సర్పంచ్ రమాదేవి అన్నారు. సోమవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధ పాలెం మండలం వేపకుంట్ల గ్రామపంచాయతీ నందు సీఎం కప్పు పోటీలో భాగంగా గ్రామ సర్పంచి పొట్లపల్లి రమాదేవి రాజా ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా పొట్లపల్లిరాజా మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి శారీరక దృఢత్వానికి స్నేహపూర్వక వాతావరణం కలిగించడం కోసం తోడ్పడ తాయి.కావున ప్రతి ఒక్కరు గెలుపు ఓటమి సమానంగా స్వీకరిస్తూ యువకులు మంచి సరైన మార్గంలో నడవాలి ఈ రకమైనటువంటి క్రీడలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులందరూ కూడా తమ వంతు కృషిని అందజేసినందుకు వాడికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు మెరుగైనటువంటి జీవన ప్రమాణాలతో జీవించాలని బాగా చదువుకోవాలని జీవితంలో ఉన్నతమైనటువంటి స్థానాలను సాధించాలని ఆమె అన్నారు.



### మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో
## బీఆర్ఎస్‌లో చేరిన పెంచాల శ్రీలత

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**

నగరంలోని బీ ఆర్ ఎస్ పార్టీలో మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ఆధ్వర్యంలో ఎల్లమ్మగుట్ట 20వ డివిజన్‌కు చెందిన పెంచాల శ్రీలత శ్రీనివాస్, పెంచాల వేణు, దినేష్ మహేష్ లు చేరారు.బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి , మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ , కె.ఆర్. సురేష్ రెడ్డి, సురేష్, వి.జి. గౌడ్, యెండాల ప్రదీప్, పార్టీ అర్బన్ అధ్యక్షులు సిర్ప రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. కాలి చరణ్, గుడుమల భాను, అరవింద్ లింగాల, బొండ్ల నాగేష్, శంకర్, బాలన్న, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### 42% శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుంటే
## కాంగ్రెస్ గుణపాఠం ఖాయం

**మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతుంది**
**బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం అధ్యక్షులు వెల్లడి**

**ఆర్మూర్, జనవరి 20 ( నినాదం):**

కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయకుండా, బీసీలను మోసం చేస్తుందని, అందుకు నిదర్శనం గత స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా, పదివోడు శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేసి మరోసారి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దేనని బిసి గ్రాడ్యుయేట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు రావాలని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా, మోసం చేసుకుంటూ పోతే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు బీసీలు గుణపాఠం చెప్పిన విధంగానే, మళ్లీ మున్సిపల్ ఎన్నికలకు ముందుకు వస్తే కాంగ్రెస్కు అదే గతి పడుతుందన్నారు. బీసీల రిజర్వేషన్ల ఆమోదం కై శాసనసభలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించి, కేంద్ర చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి, కేంద్రం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా కృషి చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే మహారాష్ట్రలో పలితాలే తెలంగాణలో పునారవృత్తమవుతాయన్నారు.



బీసీలు అందరూ ఐక్యతతో బీసీ ఉద్యమాల్ని తీవ్రత తరం చేసి, బిసి రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు ఉద్యమించాలని, లేని యెడల కాంగ్రెస్కు గుణపాఠం చెప్పి, బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతర ఉద్యమాల్ని కొనసాగించి సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ 42% బి సి రిజర్వేషన్లు అమలు చేయకుంటే ఎన్నికల్లో జిల్లా కేంద్రంలో బిజెపి సత్తా సాటి చూపిస్తుందన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ప్రాణ రక్షణకే నియమాలు – అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట**

**మహేశ్వరం, జనవరి 20 ( నినాదం)**

నిత్యం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనేనని సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ స్పష్టం చేశారు. మంగళవారం యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్,ఐ ఎస్ సదన్, చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ రోడ్డు డి మార్ట్ వద్ద డ్రైవర్లకు విద్యార్థులకు డీమార్ట్ కు వచ్చే కస్టమర్లకు రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రాణ రక్షణే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన నియమాలను నిర్లక్ష్యం చేయడం ప్రాణాంతకమని హెచ్చరించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన మరింత అవసరమైందని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనల్లో భాగంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితిని పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, సెల్‌ఫోన్ వినియోగాన్ని నివారించడం తప్పనిసరి అని గుర్తు చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు, యువత ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. స్టంట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలు ప్రాణాలకు ముప్పేనని హెచ్చరించారు. సరదా కోసం చేసే ఒక తప్పు నిర్ణయం జీవితాంతం వెంటాడే ప్రమాదాన్ని తెచ్చిపెట్టవచ్చన్నారు. ట్రాఫిక్ పోలీసులు ... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అయితే శిక్షలకంటే ముందుగా అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రోడ్డు మన అందరిదీ.. భద్రత కూడా మన బాధ్యతేనని చెప్పారు. ఒక్క నిబంధన పాటిస్తే ఒక ప్రాణం కాపాడినట్టేనని, ప్రతి వాహనదారుడు ఈ విషయం గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సీనియర్ సిటిజన్స్ డ్రైవర్లు ప్రజలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందులు స్థానికులు నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## దిశా సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్... పాల్గొన్న ఆర్మూర్, అర్బన్ ఎమ్మెల్యేలు, కలెక్టర్





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**

ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పనుల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఎం.పీ లాడ్స్ నిధులను మంజూరు చేసేందుకు పలువురు కమీషన్ లు డిమాండ్ చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని, ఈ ధోరణిని మార్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఆర్.ఓ.బీ, ఆర్.యూ.బీ పనులను త్వరితగతిన జరిపించాలని, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాల న్నారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో ద్వితీయ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలని సూచించారు. కాగా, ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలు చేరుకొని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దిశా కమిటీ సభ్యులు కోరగా, సీ.జీ.జీ ఆధ్వర్యంలో ఇసుక తొలగింపు ప్రక్రియను త్వరలోనే జరిపిస్తామని, తద్వారా రైతులకు తోడ్పాటును అందించడమే కాకుండా జిల్లా యంత్రాంగానికి నిధులు కూడా సమకూరుతా యని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇదిలాఉండగా, ఆయా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుండి మంజూరీలు లభించిన నేపథ్యంలో నిర్మాణ పనులు జరిపించే విషయంలో జాప్యం జరగకుండా సకాలంలో పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా స్థల సమస్య నెలకొని ఉంటే తమ దృష్టికి తేవాలని అన్నారు. ఇప్పటికే పలుచోట్ల ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాలను కూడా కేటాయించడం జరిగిందని, నిధులు అందుబాటులో ఉన్నందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. అభివృద్ధి పనుల కోసం కేటాయించబ డిన స్థలాలు కబ్జాకు గురైతే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన వారు లబ్ది పొందేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక చొరవ చూపుతున్నామని, ఫలితంగా 851 మందికి మంజూరీలు కూడా లభించాయని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం గురించి సామాజిక, ప్రసార మాధమాల ద్వారా గ్రామ గ్రామాన మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా పంచాయతీ కార్యదర్శులు మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. బాధిత కుటుంబాలకు ఒకే విడతలో 20వేల రూపాయలు వారి ఖాతాలలో నేరుగా జమ అవుతాయని, కుటుంబ పోషణ చూసే వ్యక్తిని కోల్పోయిన కుటుంబాలకు ఇది ఎంతో ఆదరువును అందిస్తుందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పోరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని, మడిగెలను సబ్ లీజ్ కు ఇచ్చి వేలాది రూపాయలు తీసుకుంటున్నా రని అన్నారు. దీనిపై నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ వివరణ ఇస్తూ, ఈ అంశంపై సమగ్ర పరిశీలన జరిపామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని, అద్దె పెంపు, లీజు రద్దు ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. కాగా, పులాంగ్ వాగు నిర్వహణ గురించి ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఎక్కడికక్కడ కబ్జాలు జరుగుతున్నాయని సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. కబ్జాదారులపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఎం.పీ అర్వింద్ ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ధోన్ పాల్‌లో నూతన నర్సరీ ఏర్పాటుకు సర్వ సన్నాహాలు

**ఆర్మూర్, జనవరి 20 (నినాదం):**

మోర్తాడ్ మండలంలోని దోనుపాల్ గ్రామంలో నూతన నర్సరీ ఏర్పాటుకు, గ్రామస్తుల కోరిక మేరకు నూతన నర్సరీ ఏర్పాటుకై స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు ముత్యాల భాజమ్మ రాములు, కోరం సాయిరాం లు మంగళవారం రోజున ప్రత్యేక చొరవ తీసుకొని, పాత వెంకటేశ్వర మందిరం ముందుగల ప్రభుత్వ స్థలంలో నూతన నర్సరీ ఏర్పాటుకై జెసిబి ని ఏర్పాటు చేసి ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు, రాళ్లు రప్పలు, చెత్త చెదారం దగ్గరుండి తొలగింపచేశారు. గతంలో నిర్మించిన తెలంగాణ హరితహారం నర్సరీ అతి చిన్నదిగా ఉండడం, మొక్కలు పెంచేందుకు అణువుగా లేకపోవడంతో, ప్రభుత్వ స్థలంలో అతిపెద్ద నూతననర్సరీ ఏర్పాటుకై ఆ ప్రాంతంలో చదును సైతం చేయించారు. అంతేకాకుండా నూతనంగా నిర్మిస్తున్న నర్సరీ లో మొక్కల పెంపకానికి అనువైన రెండు బోర్లు పుష్కలంగా నీటితో ఉన్నాయని, దీంతో గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా, అధిక సంఖ్యలో మొక్కలు ఏర్పాటు చేసి, మొక్కలను గ్రామంలో అందరికీ ఉపయోగపడేలా భారీ సంఖ్యలో నాకెందుకు ఉపయోగపడేలా నూతన నర్సరీని సర్వం సిద్ధం చేశారు.గ్రామ ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడమే కాకుండా, స్వచ్ఛమైన గాలి అందించే చెట్లను మాత్రమే, నర్సరీలో పెంచి, గ్రామంలో అన్ని వీధిలో,అన్ని రోడ్ల గుండా నాటి సంరక్షిస్తామని సర్పంచ్ ముత్యాల బాజమ్మ రాములు, ఉప సర్పంచ్ కోరం సాయిరాం లు కృషి చేయడం పట్ల గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ పనులను చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఎఫ్ టి ఓ, తదితరులు, పాల్గొన్నారు.

## మొండికుంటలో డ్రైనేజీ ఆక్రమణలపై చర్యలు

### షాపు యజమానులకు నోటీసులు జారీ

**అశ్వాపురం, జనవరి 20 ( నినాదం)**



మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ మార్గాలను దాటి అనధికారికంగా ఆక్రమణలు చేపట్టిన షాపు యజమానులపై గ్రామపంచాయతీ అధికారులు చర్యలు ప్రారంభించారు. డ్రైనేజీపై షాపులు, స్టాల్లు ఏర్పాటు చేయడం వల్ల పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు.ఈ నేపథ్యంలో మొండికుంట గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆక్రమణలు చేసిన షాపు యజమానులకు నోటీసులు జారీ చేశారు. డ్రైనేజీ మార్గాన్ని ఐదు రోజులలో ఖాళీ చేయాలని, పాదచారులకు ఆటంకం కలగకుండా చూడాలని నోటీసుల్లో స్పష్టం చేశారు.డ్రైనేజీ ఆక్రమణల వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు. నిర్ణీత గడువులో ఆక్రమణలు తొలగించని పక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.



## డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 11 మంది

### ఐదుగురికి జైలు శిక్ష

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం):**

మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం మంగళవారం ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ఎదుట హాజరుపరిచారు. 11 మందికి ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 1,10,000 జరిమానా విధించగా వారిలో ఐదుగురికి పట్ల శ్రీకాంత్, బుక్య రామ్ కిరణ్, చిన్నోల కృష్ణ, గంగన్న గారి గోవర్ధన్ గౌడ్, మెగావత్ సుదల్ లకు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

## మహిళలకు అండగా ఐద్వా



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం):**

మహిళలు ఎదురుకుంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ మహిళలకు ఐద్వా అండగా ఉంటుందని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అఖిలభారత ప్రజాతంత్ర 14 జాతీయ మహాసభల సందర్భంగా ఐద్వా జండా ఆవిష్కరించారు. అలాగే బెలూన్స్ పై ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయండి అని రాసి చిన్నపిల్లలతో ప్రదర్శించంపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం దేశంలో అనేక రకాలుగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలు చేస్తూ మహిళలకు అండగా నిలిచిందన్నారు. ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరగబోయే 14 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఐద్వా మండల కమిటీ సభ్యులు నస్రత్ లక్షి , దూర్పతి బాయ్ శమ్మ, హసీనా బేగం, కవిత, కల్పన, సరిత, గంగమణి, రజియా, చాంద్ బి, పద్మ తదితరులు

## అర్బన్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 16, 17, 37, 38, 39, 21, 44, 46 వ డివిజన్లో పరిధిలో నీ పలు ప్రాంతల్లో టి యు ఎఫ్ ఐ డి నిధుల కింద డివిజన్ కు కోటి రూపాయలు చొప్పున అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడానికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యేకి ప్రతి డివిజన్లో అడుగడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలికి తమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లో ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి అర్బన్ నియోజకవర్గం ప్రజలు మద్దతు పలికి బిజెపి పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఏఇ లు శివకృష్ణ, శంకర్ పాల్గొన్నారు.





## ఆరోగ్య మహిళా ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం

### 59 మందికి గర్భస్థ సమస్యలు, 131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు

### ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వి.శేఖర్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 20( నినాదం)**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రత్యేక ఆరోగ్య, వైద్య శిబిరం విజయవంతమైనట్లు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా వారి సాధారణ ఆరోగ్యం, గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వైద్య బృందం వచ్చిన 190 మంది మహిళలకు పలు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు.59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి ప్రత్యేకంగా మూత్ర రక్త పరీక్షల తో పాటు అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయపు క్యాన్సర్, మూత్ర,రక్త పరీక్షలు నిర్వహించారు.చికిత్స తో పాటు అందుబాటులోని మందులు ఆస్పత్రిలో ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శృతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ కావ్య డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మని, డాక్టర్ శిరీష వారిని పరీక్షించి పలు సూచనలు చేసి, చికిత్స అందించారు. ప్రతి గర్భిణీ సుఖ ప్రసావం పొందే విధంగా చర్యలు తీసుకున్నారని.గర్భస్థ సమయంలో,ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఆరోగ్య జీవితం ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని సూచించారు.పురిటి నొప్పులు వచ్చినప్పుడు, ఫిట్స్, బిపి, ఇతర ఆరోగ్య అత్యవసర సమయంలో రవాణాకు గర్భిణీలు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు ఉచితంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించు కోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, లలిత,రజిత,పద్మ, చిన్న చిన్నమ్మ, సుబేదా, పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి,సుజాత, అనితా, జ్యోతి, విజయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దేశాన్ని అమ్మేస్తుంది

### పాంగ్ర, బోర్గం (పి) లో కలిపి రూ.2 కోటి రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20(నినాదం) :**

భారతదేశాన్ని బిజెపి పార్టీ వాళ్లు అమ్మేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆరోపించారు. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని మాధవ నగర్,పాంగ్ర, బోర్గం (పి) డివిజన్లో మొత్తం రూ. 2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకుల పల్లి భూపతి రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. పాంగ్ర 4 డివిజన్లో అంతర్గత తోడ్లు,సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధుల తో, బోర్గం (పి) రూ.1 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ4,5 డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని మాధవ నగర్,పాంగ్ర,బోర్గం( పి) ని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కి రూ 10కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మహిళ ల అభ్యుదయమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత రేషన్ కార్డు–సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరించారు. 4,5 డివిజన్ ల ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఐదో డివిజన్లో ఉన్న గూడెం ప్రజలకు సౌకర్యం కొరకు త్వరలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. గూడెం ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు,టోల్ గేట్లును ఆదాని, అంబానికి బీజెపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని టిఆర్ఎస్ బిజెపి ఒకటై పోటీ చేస్తున్నాయి అని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమరెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి 4వ డివిజన్ అధ్యక్షులు తరుణ్, 5వ డివిజన్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, మాజీ ఎన్ డి సి సి బ్యాంక్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, హనుమండ్లు, మునిపల్లి చిన్న సాయిరెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే ఆమెకు మిత్రులు... పచ్చదనమే పద్మావతి ఆనందం

**అశ్వాపురం, జనవరి 20 ( నినాదం)**

మొక్కలంటే ఆమెకు అపారమైన ప్రేమ. ప్రతి కార్యక్రమానికీ మొక్క నాటడమే తన ఆనందంగా భావించే వ్యక్తిత్వం యూ.డి.సి పద్మావతి గారి ప్రత్యేకత. కార్యాలయ బాధ్యతల మధ్యనూ పర్యావరణ పరిరక్షణను తన జీవిత భాగంగా మలుచుకున్న పద్మావతి, నేటి తరం ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏ కార్యక్రమమైనా సరే.. జయంతి అయినా, వర్ధంతి అయినా, వ్యక్తిగత ఆనంద సందర్భమైనా.. మొక్క నాటడమే ఆమెకు నిజమైన సంతోషం. "మొక్క నాటితేనే ఆ కార్యక్రమానికి పూర్తి అర్థం వస్తుంది" అన్న భావనతో ఆమె ముందుకు సాగుతున్నారు. మొక్కలోనే జీవం, భవిష్యత్తు, ఆనందం ఉన్నాయని ఆమె నమ్మకం.



(మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో) యూ.డి.సిగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ కార్యాలయంలో సేవలందిస్తున్న పద్మావతి, తన కార్యాలయం పరిసరాలను పచ్చదనంతో కళకళలాడేలా మార్చారు. ఖాళీ ప్రదేశం కనిపిస్తే చాలు.. అక్కడ ఒక మొక్క నాటడం ఆమె అలవాటు. ఆ మొక్క పెరుగుదలను గమనిస్తూ, నీరు పోసి, సంరక్షణ చేస్తూ తన మనసుకు శాంతిని పొందుతారు.సహచర ఉద్యోగులు, స్థానికులు కూడా పద్మావతి గారి పర్యావరణ ప్రేమను ప్రశంసిస్తున్నారు. "మొక్క నాటడం అంటే ఒక జీవాన్ని పెంచడం, రేపటి తరాలకు గాలి, నీడ అందించడం" అంటూ ఆమె చెప్పే మాటలు ఎంతో మందిని ప్రేరేపిస్తున్నాయి.ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ అవసరం అత్యవసరమైన ఈ సమయంలో, పద్మావతి లాంటి మొక్కల ప్రేమికులు సమాజానికి వెలుగు దీపాలుగా నిలుస్తున్నారు. మాటలతో కాకుండా చేతలతో పచ్చదనాన్ని పెంచుతున్న ఆమె సేవలు నిజంగా అభినందనీయం.

## విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే.. కుటుంబం సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 20 (నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ వైరు తాకడంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మృతి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం. ఇంద్రకల్ గ్రామానికి చెందిన మల్లేష్ లక్ష్మమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు 9వ తరగతి చదువుతున్న పెద్ద కుమారుడు లోకేష్ (14) రోజువారి మాదిరిగానే పాఠశాలకు చేరుకొని ఆటల పోటీలు ఉన్నాయని బయట ఆడుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం వద్ద ఉన్న విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలుపగా విద్యార్థిని హుటాహుటిన నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. జిల్లా ఆస్పత్రికి చేరుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు అప్పటివరకు గ్రామంలో అందరితో కలిసి తిరుగుతూ పాఠశాలకు వెళ్లి విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల పూర్తి నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం సంభవించిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



**మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పరామర్శ.**

తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామం లోని పాఠశాల ఆవరణలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి విద్యార్థి మృతి చెందిన సంఘటన తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి చేరుకొని విద్యార్థి మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేష్ కుమారునికి అకాల మరణం సంభవించడం చాలా బాధాకరమని ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ప్రార్థించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు







## ఫార్మర్ రిజిస్ట్రీ రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలి

### మధిర ఏ డి ఏ విజయ్ చంద్ర

**మధిర, ఫిబ్రవరి 20(నినాదం):**

మంగళవారం మధిర మండలంలోని దెందుకూరు మరియు చిలుకూరు గ్రామంలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను మధిర ఏ డి ఏ విజయచంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ ఖచ్చితంగా చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకున్న రైతులకు 11 అంకెల ఐడి జనరేట్ అవుతుంది ఈ ఐడి తోనే భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయినా పిఎం కిసాన్, పీకేవీ వై, ఆర్ కె వి వై, ఎన్ ఎఫ్ ఎస్ ఎం, ఎన్ ఎఫ్ ఎన్ ఎం పథకాలు అమలు అవుతాయి. ఇప్పుడు చేసుకోకపోతే వారికి వచ్చే విడత పిఎం కిసాన్ నగదు ఆపివేయబడుతుందని చెప్పారు. అందువల్ల రైతులందరూ తప్పనిసరిగా ఈ ఫార్మా రిజిస్ట్రీని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీని ఎక్కడి నుంచైనా చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు సొంత ఊర్లో కాకుండా బయట ఉన్నవారు దగ్గర్లో ఉన్న మీసేవ దగ్గరికి వెళ్లి ఆధార్ కార్డు చూపించి ఈ ఫార్ములా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఊర్లో ఉన్న రైతులందరూ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరకు వెళ్లి దీనిని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మా, ప్రవళిక మరియు రైతులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, తెలంగాణ

21 జనవరి 2026


## 24న "చలో కోదాడ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి



**కోదాడ,జనవరి20(నినాదం):** అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ,అక్రమ కేసులతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్న నిర్బంధాలకు నిరసనగా ఈనెల 24న బిఆరచవతీతీచస్ పార్టీ ఆధ్వర్యంలో "చలో కోదాడ" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి తెలిపారు . ఈ మేరకు మంగళవారం ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. మండల వ్యాప్తంగా అక్రమ కేసులకు గురైన బిఆరచవతీతీచస్ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**మహాదేవపూర్ జనవరి 20, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ను ఆలయ పూజారి శాలువాతో సన్మానించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఆలయాన్ని సందర్శించగా ఆలయ పూజారి ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అస్రార్, ప్రధాన కార్యదర్శి శంకరయ్య, ప్రచార కమిటీ అధ్యక్షుడు నాగరాజు, దాగం గణేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహాదేవపూర్‌లో ఆపరేషన్ స్మైల్




**మహాదేవపూర్ జనవరి 20, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 20 మంది విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఉన్న విద్యార్థులను ఆపరేషన్ స్మైల్ లో భాగంగా కొయ్యూరు రెండవ ఎస్సై రజన్ కుమార్, కాటారం ఏఎసచవతీతీచ సుధీర్ కుమారులు విద్యార్థులను తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్పందన మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అప్పగింత



**మహాదేవపూర్, జనవరి 20, (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం , ఎడపల్లి గ్రామాలకు చెందిన కాగితపు కిరణ్, కుమ్మరి రాజమౌళిలు తమ మొబైల్ లను పోగొట్టుకోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఆ మొబైల్ లను గుర్తించి బాధితులకు అందజేశారు. మొబైల్ లు అందజేసిన ఎసచవతీతీచకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రముఖ జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ



**డోర్నకల్/మరిపెడ జనవరి 20(నినాదం):** సీనియర్ పాత్రికేయుడు బాలకృష్ణ కుటుంబాన్ని మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ మంగళవారం పరామర్శించారు.ఆయన సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఉంది. కాగా రెడ్యా నాయక్ జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో పాటు పార్టీ శ్రేణులతో కలిసి అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఒడిసియం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, జిల్లా నాయకులు గుగులోతు రాంబాబు, తేజవతు రవీంద్ర నాయక్, దిగజర్ల శ్రీనివాస్, గంట్ల నాగమణి రెడ్డి, గంట్ల సీతారాములమ్మ, జాటోత్ బాలాజీ పాల్గొన్నారు

# ఆ....24 మందికి ఓటు వెయ్యం...

**ఐదేళ్ల పాలనంత నోట్లు**

**సీట్లు గోవా ట్రిపులు ఫైట్లు**

**2020-25 మున్సిపల్ పాలకవర్గంపై ప్రజల అసహనం**

**కొత్త అభ్యర్థులు పాలన కోసం ప్రజలు ఎదురుచూపు**

**పట్టణ అభివృద్ధి నిధులన్నీ సింగరేణివే..**

**పోటీదారుల్లో కోట్ల ఆశలు**





**ఇల్లందు, జనవరి 20 (నినాదం):** ఇల్లందు మున్సిపల్ చరిత్రలో పట్టణ ప్రజలు ఓటర్ల చేత అత్యంత విమర్శలు అసహనం అసంతృప్తి మూట కట్టుకున్న ఏకైక పాలకవర్గశీ ఉందంటే అది గత మున్సిపల్ పాలకవర్గమే(2020-2025).ఈ పాలకుల ఈ పట్టణాన్ని పాలించింది అని అని చీదరించుకునే పరిస్థితి ఇలాంటి పాలకులు మళ్లీ పోటీ చేస్తే ఓటు వేయవద్దని నిర్ణయం తీసుకునే స్థితిలోకి ఓటర్లు వెళ్లారంటే వాళ్ళ ఐదేళ్ల పాలన ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మున్సిపల్ పాలకవర్గం ఏర్పడగా ఆ తదుపరి వచ్చిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పాలకవర్గంలోని చైర్మన్ తో పాటు కొందరు కౌన్సిలర్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరారు. అప్పటికి చైర్మన్ పనితీరు ఆయన వ్యవహారశైలి పై అసహనం అసంతృప్తితో ఉన్న కౌన్సిలర్లు ఆయనపై తిరుగుబాటు చేసి అవిశ్వాస తీర్మానానికి వెళ్లారు చైర్మన్ తో పాటు కౌన్సిలర్ల పనితీరు వ్యవహార శైలి నచ్చకపోయినా వారు కాంగ్రెస్లో చేరారు అన్న ఒకే ఒక్క కారణంతో దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఎత్తుగడలను చిత్తు చేసి అధికార బలాన్ని ఉపయోగించి చైర్మన్ కాపాడుకుంది. పదవీకాలం ముగిసిన అనంతరం వీరు పనితీరు కౌన్సిలర్ వ్యవహార శైలి పై ప్రజలు చర్చించుకుంటున్న తరుణంలో మునిసిపల్ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం కావడంతో ప్రజలు ఓటర్లువిగత పాలన గురించి చర్చించుకుంటూ గత పాలకులంతా వారి ఐదేళ్ల పాలనలో నోట్ల కట్టల కోసం వెంపర్లు, సీట్లు కాపాడుకునేందుకు ఫైట్లు జలసాల కోసం గోవా ట్రిప్పులు పాకులాడారే తప్పా ప్రజలకు చేసింది ఏంలేదంటు పట్టణంలోని 24 వార్డులలోని ప్రజలు ఓటర్లు వీరి పాలన తీరుపై చర్చించుకుంటున్నారు. ఈ పాలకులకి మరో అవకాశం ఇస్తే ఈసారి గోవా కాదు ఇతర దేశాల్లోని ట్రిప్పులకు వెళ్లేందుకు ప్రయత్నిస్తారే తప్ప పట్టణనాభివృద్ధి పై దృష్టి పెట్టారని సెటైర్లు వేస్తున్నారు. ఇల్లందు మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఇలాంటి ప్రజాప్రతినిధులను చూడలేదు అంటున్నారు. సీట్లు కాపాడుకునేందుకు రోడ్ల పైకి ఎక్కి ఒకరిపై ఒకరు దూషించుకుంటూ, చివరికి కుమ్ములాడుకొని బట్టలు చించుకొని రోడ్లపై కూర్చొని చైర్మన్ సీట్ కోసం పాకులాడే ఓ వ్యక్తి ఇచ్చి నోట్ల కట్టల కోసం సంతల్లో గొర్రెల అమ్ముడుపోయి గోవా ట్రిప్పుల్లో జలసాలు చేసి అవిశ్వాస తీర్మానంలో ఆపసోపాలుపడి అభాసుపాలైయ్యారు.ఈ పాలకుల మనల్ని పాలించింది అంటూ ఈసడించుకుంటున్నారు. చైర్మన్ సీట్ కోసం పాకులాడిన ఓ వ్యక్తి ఒక్కో కౌన్సిలర్ కి లక్షల రూపాయలు ఇచ్చినట్టు ఈ ఐదేళ్ల పాలల్లో ఒక్కో కౌన్సిలర్ 15 నుండి 30 లక్షల వరకు మూటగట్టుకున్నట్టు చర్చించుకుంటున్నారు.వీరు మరోసారి పోటీ చేసేందుకు పార్టీ కండువాలు మార్చుతూ మేము అభివృద్ధి చేశాము మేము ప్రజల కోసం పాటుపడతాము మాకు మరోమారు అవకాశం ఇవ్వండి అంటూ ముందుకు వస్తున్న తరుణంలో గత పాలనలో ఉన్న ఆ 24 మంది లో ఏ ఒక్కరికి కూడా మరో మరో అవకాశం ఇవ్వొద్దంటూ ఓటర్లు నిర్ణయాలు తీసుకోవడం ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

**మున్సిపల్ అభివృద్ధి నిధులన్నీ సింగరేణి వే...**

పట్టణంలో జరిగిన అభివృద్ధి సంబంధించిన నిధులన్నీ సింగరేణి సంస్థ వేనంటూ రాజకీయ విశ్లేషకులు, మేధావులు సాధారణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏ ప్రాంతంలో అయితే ఒక సంస్థ కొనసాగితే ఆ సంస్థకు వచ్చే లాభాల్లో కొన్ని నిధులను ఆ ప్రాంత అభివృద్ధికి లెక్కించాల్సి ఉంటుంది. ఇది ఖచ్చితమైన నిబంధన పాలకులు ఎవరు ఉన్నా పాలకులే లేకపోయినా స్థానిక జిల్లా యంత్రాంగానికి ఈ నిధులను కేటాయిస్తారు. సంబంధిత అధికారులు ఆ ప్రాంత అభివృద్ధి కోసం అక్కడ చేపట్టే పనులను గుర్తించి ఆ పనిలో కేటాయిస్తుంటారు. ఈ విధంగానే సింగరేణి సంస్థ ఇల్లందు ప్రాంత అభివృద్ధి కోసం కొంత నిధులను కేటాయించింది దీన్ని డిఎంఎఫ్టి (డిస్టిక్ మినరల్ డెవలప్మెంట్ ఫండ్స్) గతంలో సేఫ్ నిధులు అనేవారు. నిధులు తమ ద్వారానే వచ్చాయని, మా పోరాటం వల్లనే ఈ నిధులు కేటాయించారని చెప్పుకొని ఓట్లు ఆడుకునేందుకు ముందుకు వస్తున్న తీరును చూసి ఈ నిధులపై అవగాహన ఉన్న మేధావులు నవ్వుకుంటున్నారు. ఇల్లందులో నిర్మించిన బస్ డిపో మొదలుకొని రోడ్లు డ్రైన్లు తదితర భవన నిర్మాణాలన్నీ ఈ డీఎంఎఫ్టి నిధుల నువ్వు హెచ్చించి మాత్రమే చేస్తున్నారు. ప్రత్యేకంగా పాలకవర్గాలు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన నిధులు అంటూ పెద్దగా ఏమీ లేవు.

**పోటీదారుల్లో కోట్ల ఆశలు....**

గత ఐదేళ్ల పాలల్లో జరిగిన లక్షల పంపిణీ జలసాల ట్రిప్పులు చూసిన కొందరు తాము కూడా పోటీ చేస్తే మనకు సైతం గోవా లాంటి ట్రిప్పులు కార్లు,బంగ్లాలు, బంగారం విలాసవంతమైన జీవితం డిమాండ్ కు తగినట్టు డబ్బు సంపాదించుకోవచ్చని కొందరు పోటీదారులు ఉంటే, మరికొందరు గత పాలకులు చేసిన పాలనలా కాకుండా ప్రజల కోసం పట్టణ అభివృద్ధి కోసం పని చేసేందుకు పోటీ చేస్తామని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఎలాగైనా ఎన్ని లక్షలైనా వెచ్చించి ఓటర్లను కొనుగోలు చేసి కౌన్సిలర్గా గెలుపొందాలని ఆశతో కొత్తవారు ఎదురు చూస్తుంటే తిరిగి మా పాత రిజర్వేషన్ వస్తే మరింత డబ్బులు పెట్టి ఓటర్లను కొనుగోలు చేసి గెలుపొంది మా సత్తా ఏంటో చూపిస్తామని పాతవారు తహతహలాడుతున్నారు. గత పాలనలో మూట కట్టుకున్న సొమ్ముతో ఓట్లు కూడా పెట్టుకుని ఎందుకు ఎత్తులు వేస్తుండగా, ఆ సొమ్ము మావే నంటూ వాటిని తీసుకొని ఎలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసు అంటూ ఓటర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా గడిచిన ఐదేళ్ల ఇల్లందు మున్సిపల్ పాలకవర్గ తీరు ప్రజలకు అసహనం కలగజేసిన విషయం విధితమే ఇలాంటి పాలన మరోసారి మా వద్దంటూ ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. వారి చర్చకు అనుగుణంగా మార్పు కోరుకుంటారా లేక చర్చించుకోడానికే పరిమితం అవుతారా అనేది వేచి చూడాలి.

## ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో సత్తాచాటిన జయ ఐఐటీ విద్యార్థులు



**కోదాడ జనవరి 20(నినాదం):** సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 28వ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కోదాడ జయ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు 26 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటి బంగారు పథకాలను సాధించి సత్తా చాటారు. మంగళవారం పట్టణంలోని జయ ఐఐటి ఒలంపియాడ్ స్కూల్ ఆవరణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఆయన మాట్లాడారు.4వ తరగతి విద్యార్థులు విద్యార్థులు, టి ఆరాధ్య, బి చేతన, యమ్ చరిత. 5వ తరగతి విద్యార్థులు యస్ అద్విక, బి రిత్విక, ఎ హవిష. 6వ తరగతి నుండి ఎ అద్వైత్ క్రిష్ణ, ఎ చరణ్ సాయి రెడ్డి, రుత్విక్ సాయి.7వ తరగతి విద్యార్థులు, సిహెచ్ నందిని, జి హిమజ, కె యశ్వంత్, ఎస్కె సుఫియాన్, కె మణిదీప్ రెడ్డి, ఎస్కె జాహిద్. 8వ తరగతి విద్యార్థులు ఎ గగన రెడ్డి, పి వీక్షిత, ఎ. ప్రణవ్. 9వ తరగతి విద్యార్థులు, యమ్ తూర్పిక, వి లాస్యశ్రీరెడ్డి, వై దేవిసిరి, కె భానుమిత్ర, నౌహియాఫిర్లోసాఖాన్.10వ తరగతి విద్యార్థులు ఎస్కె హీరాతస్వీర్, ఎస్ సాకెత్, ఎస్కె అబ్దుల్ ముసావ్వీర్ విద్యార్థులు ప్రతిభను కనబరిచారు.ప్రతిభను కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను , కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. తమ అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా ఇటువంటి విజయాలను భవిష్యత్తులో కూడా సాధిస్తామని తెలిపారు. తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో బిజెపి నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం

- పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కష్టపడి పని చేయాలి...
- జిల్లా ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ కళ్యాణ్ నాయక్



**డోర్నకల్/మరిపెడ జనవరి 20(నినాదం):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ పార్టీ ఎన్నికల సమావేశాన్ని పట్టణ అధ్యక్షురాలు భూక్యా మంగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులుగా మానుకోట జిల్లా ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ కళ్యాణ్ నాయక్(రాష్ట్ర ఉపాధ్యక్షులు),రాష్ట్ర నాయకులు మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జి ఈవి రమేష్,జిల్లా అధ్యక్షులు వల్లభూ వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ పాల్గొని మాట్లాడారు... దేశంలో బిజెపి హవా కొనసాగుతుందని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా,పటిష్టంగా ఉండే విధంగా పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నాం న్నారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణం నుండి మారుమూల గ్రామం వరకు బిజెపి పార్టీ విస్తృతంగా వ్యాప్తి చెందిందని రాబోయే స్థానిక ఎమ్మెల్యే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంపై బిజెపి జెండా ఎగురుతుందన్నారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,మండల కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి,బుల్లెట్ కృష్ణ,మరిపెడ రూరల్ అధ్యక్షులు గంగాధర్,లింగం,భాస్కర్,సాగర్, రమేష్,హరికృష్ణ,హుస్సేన్,జగన్, సుధాకర్,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కుర్మపల్లిలో ప్రారంభమైన సిఎం కప్ టోర్నమెంట్



**చింతపల్లి, జనవరి 20(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సి ఎం కప్ 2025-26లో భాగంగా మండలంలోని కుర్మపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్లస్టర్ స్థాయి టోర్నమెంట్‌ను మంగళవారం గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో పాల్గొనడానికి ఆసక్తి కనబరచాలని సూచించారు. క్రీడలు దేహదారుఢ్యం తో పాటు మానసిక వికాసాన్ని కలుగజేస్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో విద్యార్థులు సుహృద్భావ వాతావరణంలో ఆడాలని సూచించారు.ఈ క్లస్టర్ లెవెల్ టోర్నమెంట్?లో కిష్టరాయినిపల్లి, పీకే మల్లేపల్లి, ఎం. మల్లేపల్లి, సాయిరెడ్డి గూడెం, కుర్మపల్లి గ్రామాల నుంచి ఆన్లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.పద్మాచారి, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికుడిని సన్మానించిన డీపీఆర్వో పసునూరి రాజేంద్ర ప్రసాద్



**మహబూబాబాద్ జనవరి 20 (నినాదం):** మంగళవారం జిల్లా కలెక్టరేట్ డిపిఆర్వో ఛాంబర్లో ప్రకృతి ప్రేమికుడు హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రజా హృదయం స్వచసేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్నను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్. జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి. సీనియర్ జర్నలిస్ట్ లు రాజమల్లు, గంగుల యాదగిరి, కుమారస్వామి, హెచ్చు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు 17 సంవత్సరాలుగా కృషి చేస్తూ 17 లక్షలకు పైగా మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రి గార్డులు పేట్టి వాటికి నీరు పోసి బ్రతికించడం చాలా అభినందనీయమని అన్నారు. ఎవ్వరు ఎక్కడ పోతే నాకెందుకు అనుకునె ఈ రోజులల్లో సమాజం బాగుండాలని ఏమి ఆశించకుండా సేవా చెయ్యడం చాలా గొప్ప విషయమని ఇలాంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్యార్దులు, ప్రజలు తమ వంతు భాద్యతగా భావించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారిని గుర్తించాల్సిన అవసరం కూడా మన అందరి పైన ఉందన్నారు.

## బిఆర్ఎస్ నేతలవి అవగాహన లేని అసత్య ప్రచారం



**మిర్యాలగూడ జనవరి 20 (నినాదం):** బిఆర్ఎస్ నేతలు అవగాహన లేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలను కులాలుగా విభజించి చిచ్చు పెట్టవద్దని నల్గొండ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లలో కాంగ్రెస్ అన్యాయం చేసిందని కులాల మధ్య చిచ్చుకుప్రయత్నిస్తున్నారన్నారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అధికారంలో ఉన్న బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు వార్డుల్లో ఓటర్లను సంఖ్యను పెంచి, అశాస్త్రీయంగా విభజించారని ఆరోపించారు. జీవో 9 ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయడం జరిగిందని చెప్పారు. ఈ విషయం సవివరంగా జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారన్నారు. 10 ఏళ్లు అధికారంలో వుండి పట్టణ సమస్యలను పట్టించుకోని నేతలు అభివృద్ధిపై మాట్లాడడం హాస్యస్పదమన్నారు. తప్పు చేసినవాళ్లే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. పనిచేసే వారిని విమర్శిస్తే ప్రజల్లో పలచనవుతారని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, అబ్దుల్లా, మోయిజ్, బంటు వెంకటేశ్వరు, బంటు శ్రీనువాస్, బూడిద పైదులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
21 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జాగో భాగ్యనగర్.. ఛలో బాలాపూర్

### ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు తెలిపిన మార్వాడి సమాజ్





**మహేశ్వరం, జనవరి 20 (నినాదం):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్, నాదర్గుల్ డివిజన్ అల్మాస్‌గూడలో ఉన్న ఆయి మాత ఆలయంలో మార్వాడీ సమాజ్ ప్రముఖులను ప్రత్యేకంగా కలుసుకుని, ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, బాలాపూర్‌లో జరగనున్న ధర్మ రక్షణ సభను అపూర్వ విజయంగా నిలపాలని ఈ సందర్భంగా శ్రీరాములు గారు కోరారు. ధర్మ పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సభకు మార్వాడీ సమాజం పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ, సభ విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేసింది.

## సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్

### జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు

### ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** హుజరాబాద్‌లోని రంగనాయక గుట్టలలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పనులు, జాతర కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ప్రభుత్వపరంగా అన్ని రకాల వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈనెల 28 నుంచి జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పట్టణంలోని రంగనాయక గుట్టలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించారు. సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులకు కండువాలు కప్పి పనులు ప్రారంభించారు. అనంతరం గద్దెల వద్ద సమ్మక్క సారలమ్మకు బంగారం చెల్లించి మొక్కులు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర్లకు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ సిఐ కరుణాకర్ తోపాటు సమ్మక్క సారక్క జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

### డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చందు



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం మంగళవారం జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని, మంచి స్పర్శ చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంచి స్నేహితులను కలిగి ఉండాలని, ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని సూచించారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్, ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం, సమాజం విద్యావ్యవస్థ, సమానంగా బాధ్యత వహించాలని, ఎవరైనా బాలికలను వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో గంగ్రపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి తోట కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన, ప్రిన్సిపాల్ ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఐసి పిఎస్ కోఆర్డినేటర్ రమేష్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ సెక్రటరీ రాములు, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎనచవతీతీచం మణెమ్మ, ఆశా కార్యకర్త దీపిక తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డు.. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

### వచ్చే ఎన్నికల్లో మా తడాఖా చూపెడతామని కాలనీవాసులు హెచ్చరిక





**మహేశ్వరం, జనవరి 20 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ కార్యాలయం ఎదురుగా ప్రజాభవన్ వెనుకల నుండి వెళ్లే రహదారి శ్రీ బీరప్ప కాలనీ, మారుతి నగర్ రోడ్ నెంబర్ 2, దా ఢిల్లీ వరల్డ్ స్కూల్ నుంచి వెళ్లే రోడ్డు... అదే అల్మాస్ గూడ రోడ్డు ప్రాంతంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలల తరబడి మరమ్మతులకు నోచుకోని ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయంతో పాటు అసహనం వ్యక్తమవుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై గుంతలు నీటితో నిండిపోతుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి ద్వారా రోజూ స్కూల్ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, వ్యవసాయ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే గుంతల కారణంగా వాహనాలు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తుండటంతో ట్రాఫిక్ జామ్?లు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని సమాచారం. ఇటీవల పలుమార్లు ద్విచక్ర వాహనదారులు జారి పడిన సంఘటనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రోడ్డు దుస్థితిపై ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించడంలేదని విమర్శిస్తున్నారు. తాత్కాలికంగా మట్టి పోసి వదిలేయడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల వల్ల వాహనాల సస్పెన్షన్, టైర్లు దెబ్బతింటున్నాయని, మరమ్మతుల ఖర్చులు పెరుగుతున్నాయని వాహనదారులు అంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అత్యవసర సేవలైన అంబులెన్సులు కూడా ఈ రోడ్డుపై వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే రోడ్డును మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే పూర్తిస్థాయిలో సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చేస్తున్నామని రాజకీయ నాయకులు తమ పదవుల కోసమే, సన్మానాలు ప్రశంస అవార్డులు, అందుకున్న రాజకీయ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎక్కడైతే కాంట్రాక్టులు కమిషన్ వస్తుందో అక్కడ ముందడుగు వేస్తున్నారు తమ సొంత ప్రయోజనాల కోసమే ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారులు నిర్లక్ష్యం వైఖరిని పక్కనపెట్టి, వచ్చి ఎన్నికల్లో తడాఖా చూపెడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. పరిశుభ్రత పరిరక్షణ ఆరోగ్య రోడ్డు రవాణా నీటి వైద్య ఆరోగ్య లాంటివి పట్టించుకోకుండా ధర్నాలు సన్న హాలు పురస్కారాలు అందుకుంటున్న కేవలం రాజకీయ నాయకులు ఇప్పటికైనా దృష్టి పెట్టి రోడ్డు మరుమతు చేపట్టి అందరితో సానుకూలంగా నిజాయితీగా రావాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా పాలకులు, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో రెండు పార్టీలకు గుణపాఠం తప్పదు

- నగర సుందరీకరణ గంగుల కమలాకర్, వినోద్ కుమార్‌లతోనే సాధ్యమైంది
- నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** కరీంనగర్ నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా బీఆరచవతీతీచస్ పార్టీ పని చేస్తోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధే నినాదంగా తాము ప్రజల్లోకి వెళుతున్నామని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ఎండగట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క కాంగ్రెస్, బీజేపీ నేతలు అయోమయంలో ఉన్నారని హరిశంకర్ ఎద్దేవా చేశారు. గెలిచే సత్తా ఉన్న నేతలు లేకపోవడంతో, బిఆర్ఎస్ కార్యకర్తలకు కండువాలు కప్పి తమ పార్టీలో చేర్చుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. కండువాలు పట్టుకుని డివిజన్ల వెంట తిరుగుతున్నా వారికి ఆదరణ లభించడం లేదని పేర్కొన్నారు.

**అభివృద్ధిపై మాట మార్చిన సునీల్ రావు**

మాజీ మేయర్ సునీల్ రావుపై విమర్శలు గుప్పిస్తూ, బీఆరచవతీతీచస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఇప్పుడు బీజేపీ చేసిందని సునీల్ రావు మాట మార్చడం హాస్యాస్పదం. కండువా మార్చగానే గతం మర్చిపోయారా అని ప్రశ్నించారు. అలాగే, రెండేళ్లుగా నిధులు తీసుకురాని కాంగ్రెస్ నేతలు ఎన్నికల వేళ కొబ్బరికాయలు కొడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నగరానికి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ కృషితోనే నగరం సుందరంగా మారిందని, డంప్ యార్డ్ తరలింపు వంటి ప్రధాన సమస్యలపై ప్రతిపక్షాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియలో జరిగిన అవకతవకలను కూడా ఆయన ఎత్తి చూపారు. కరీంనగర్ ప్రజలు విజ్ఞులని, అభివృద్ధికి పట్టం కడుతూ బీఆరచవతీతీచస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, కచ్చు రవి, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు షౌకత్, యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బొంకూరి మోహన్, ఆరె రవి గౌడ్, తొంటి రాజేందర్, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, జల్లోజి శ్రీనివాస్, సతినేని శ్రీనివాస్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, పూరెల్ల సరోజ, ఒడ్నాల రాజు, సుంకిశాల సంపత్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**మల్లాపూర్, జనవరి 20 (నినాదం):** మల్లాపూర్ మండల ఎంపిడిఓ శ్రీకాంత్ అలువాల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా క్యాలెండర్ మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి వంశీధర్ రెడ్డి, మండల అధ్యక్షులు మురళి, మండల ప్రధాన కార్యదర్శి రుత్త అశోక్, సీనియర్ కార్యదర్శులు నారాయణరెడ్డి, రంజిత్ కుమార్, ముబీన్ ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులు మిన్న

### బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన మధు..

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జమ్మికుంట, జనవరి 20 (నినాదం):** గత కొద్దిరోజుల క్రితం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో అద్దెకు ఉంటున్న గుజ్జేటి లక్ష్మయ్య, భాషవేన సుశీల ఇండ్లు కరెంటు షాక్ తో దగ్ధం అయ్యాయి. వారి గుడిసెతోపాటు పలు సామాగ్రి దగ్ధం కావడంతో అపర్ణ హస్తం కోసం ఎదురుచూస్తున్న వారికి వార్డు పర్యటనలో భాగంగా వెళ్లిన సామాజిక కార్యకర్త పొనగంటి మధు ఉదయ విదారకమైన వారి స్థితిగతులను తెలుసుకొని తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డులో ప్రజలు తెలుపుతున్న పలు సమస్యలకు ఎప్పటికప్పుడు తాత్కాలిక పరిష్కారం అందజేస్తూ ప్రజా సంక్షేమం కోసం మధు ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి అండగా నిలుస్తున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతుల మిన్న అని నమ్మి కష్టాల్లో ఉన్నవారికి ఓదార్పు కాదని వారికి భరోసా కల్పించాలని సంకల్పిస్తూ తనకు తోచిన విధంగా సహాయం చేస్తున్నారని మధు తెలిపారు. వార్డులో అతనికి పెరుగుతున్న ఆదరణ, వార్డులలో పేర్కొన్న పలు సమస్యలు పరిష్కరించడంలో మధు చేస్తున్న కృషి అభినందనీయమని వార్డు ప్రజలు కొనియాడుతున్నారు. అవసరానికి వచ్చే నాయకుల కన్నా ప్రజా సమస్యలు తెలుసుకుని నాయకుడు మధు అని ఇలాంటి వారికి అండగా నిలబడాలని వార్డు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో పలువురు వార్డు ప్రజలు ఆయన సన్నిహితులు పాల్గొన్నారు.

## టెక్నీషియన్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** సమాజంలో టెక్నీషియన్ల పాత్ర చాలా విశిష్టమైనదని వారు చేసే కృషి మార్గదర్శకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఎనచవతీతీచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా ఏసి, రిఫ్రిజిరేషన్, వాషింగ్ మిషన్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారి డైరీని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టెక్నీషియన్ల ద్వారా గృహోపకరణాలు ఉపయోగించడం జరుగుతుందని అందించే సేవలు ముఖ్యమైన పరిగణిస్తూ వారు చేసే సేవలను ప్రభుత్వం గుర్తించాలని వారికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వారికి కావలసినటువంటి ప్రధాన లక్ష్యాలను సైతం నెరవేర్చేందుకు చేయూతనిస్తానని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో టెక్నీషియల సంఖ్య ప్రతి సంవత్సరానికి గణనీయంగా పెరుగుతున్నదని ప్రజల అవసరాలకు అనుగుణంగా వారి యొక్క పనులను చేస్తున్నారని తెలుపుతూ, టెక్నీషియన్ యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావలసినటువంటి వనరులను వసతులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని వారి సంఘం పటిష్టతకై కావలసినటువంటి సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని చెప్పారు?. సమాజంలో అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా ప్రపంచ ప్రమాణాలు పాటిస్తూ జాతీయ స్థాయిలో ఫలితాలను సాధిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్న నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ , ఉపాధ్యక్షులు ఆర్.సంతోష్ , జనార్ధన్, కార్యదర్శి, ఎం.డి.ఖలీల్ , కార్యవర్గ సభ్యులు రఫీ శ్రీమంత్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ నాణ్యత సేవే లక్ష్యంగా పనులు చేస్తున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ యొక్క ఐక్యతను పరిరక్షిస్తూ సంఘబలోపేతానికి అన్నివేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంగుల భూమి పూజ



**కరీంనగర్, జనవరి 20(నినాదం):** కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేయటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయనీ మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం రోజున నగరంలోని 51 వ డివిజన్లో 15 లక్షల రూపాయల సాధారణ నిధులతో రామాలయం నుండి వావిలాలపల్లి చౌరస్తా వెళ్ళు రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు డివిజన్ మాజీ కార్పొరేటర్ మేచినేని అశోక్ రావుతో పాటు డివిజన్ వాసులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో సీఎం అస్యూరెన్స్ నిధులతో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని వారు ప్రత్యేకంగా కరీంనగర్ కు ఇచ్చిన స్మార్ట్ సిటీ ద్వారా మరింతగా అభివృద్ధి చేశామని.. అప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండేళ్లుగా ఒక్క పైసా కూడా కరీంనగర్ నగరానికి తీసుకు రాలేదని విమర్శించారు. మా ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన సీఎం అస్యూరెన్స్ నిధులతో అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారు. గతంలో ఈ రోడ్డును కొంతమంది అడ్డుకున్నారని తద్వారా రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. కానీ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకొని ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి రానున్నదని.. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్ల కాలంలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో కూడా అభివృద్ధి చేసేది బిఆరచవతీతీచస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. రాబోవు నగరపాలక సంస్థ ఎన్నికల్లో బిఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు, స్థానిక డివిజన్ మాజి కార్పొరేటర్ మేచినేని అశోక్ రావు, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, డివిజన్ నాయకులు మల్లారెడ్డి, శేఖర్, చందు, బండారు ఆంజనేయులు, మధుకర్ పటేల్ , దేవేందర్ , ఆనందరావు , అంజన్ రావు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్ , కిరణ్ , పవన్ , రాజు పలువురు బిఆరచవతీతీచస్ పార్టీ నాయకులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాధిపై మోదీ సర్కార్ దాడి

**పేరు మార్పు పేదల కడుపు నింపుతుందా?**

**ఉపాధి హామీ పథకంలో నుంచి గాంధీ పేరు తొలగింపు కక్ష సాధింపు**

**వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి**

**డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి**

**గాంధీ పేరు మార్పుకు నిరసనగా, మోదీ దిష్టి బొమ్మ దహనం**





**చేవెళ్ళ జనవరి 20(నినాదం):** పేదల కడుపు నింపి ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయవద్దు పేదల కడుపు కొట్టవద్దు అని డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు,రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆమెన భీం భారత్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి అధ్యక్షతన చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి,వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నరసింహా రెడ్డి,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్? , రంగా రెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి టీ పి సి సి ఉపాధ్యక్షులు వేణు గౌడ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల కడుపు కొడుతుందని,, మండిపడ్డారు.. గ్రామాల నుండి పేద ప్రజలు వలసలను నివారించేందుకు 2005 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధిని కల్పించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చామని అన్నారు. ఈ పథకం మొట్టమొదటిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరి గ్రామంలో దివంగత నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ప్రారంభించారని అన్నారు...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లొ మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ రాజకీయ కక్ష సాధింపు చేస్తుందని అన్నారు.. జాతీయ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని ఇప్పటికే పలు ఆంక్షలు విధించి రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులను తగ్గించి ఈ హామీని రద్దు చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు..

యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం వాటా 90% ఉండేదని, రాష్ట్రాలకు 10% వాటాను ఉండేదని, విబి జీ రామ్ జీ చట్టం పేరుతో రాష్ట్రాలపై అధిక భారాన్ని, రాష్ట్రం వాటాను 60% శాతానికి పెంచిందని మండిపడ్డారు.. పేదల కడుపు కొట్టే జి రామ్ జీ చట్టాన్ని రద్దు చేసే వరకు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని, హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో గత 10 ఏళ్లలో టిఆరచవతీతీచస్ ప్రభుత్వం ప్రజలను మాటలతో మభ్యపెట్టి కాలక్షేపం చేసిందని, టిఆరచవతీతీచస్ హయాంలో జరిగిన అక్రమాలను మాజీ సీఎం కూతురు కవిత నే, ఒక్క కోరి జాతకాలను బయటపెడుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ఆయాంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ప్రతి గ్రామంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఒక్కొక్క గ్రామంలో దాదాపు 20 నుండి 30 ఇంద్రమ్మ ఇండ్లు నూతన నిర్మాణం అవుతున్నాయని అన్నారు.. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని, అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని వారికే పదవులు దక్కుతాయని అన్నారు.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలలో గెలవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేందర్ రెడ్డి, చేవెళ్ళ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి వసంతం, సిద్ధేశ్వర చేవెళ్ళ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెంటయ్య గౌడ్ చేవెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , శంకర్పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి శంకర్ పల్లీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి షాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, ముడిమ్యాల్ ప్రతాప్ రెడ్డి , పడాల రాములు పడాల ప్రభాకర, తోల్కట్ట సత్య నారాయణ, మద్దూరి మల్లేష్ సేవదల్ అధ్యక్షులు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ సెల్, అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ విభాగ అధ్యక్షులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఎంపైర్ మల్టీ క్యూషన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 20 (నినాదం) :** ఓల్డ్ ఆల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర ఎంపైర్ మల్టీక్యూషన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన మల్కాజ్గిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన రుచికరమన ఆహారం.పరిశుభ్రత పాటిస్తూ వ్యాపారం వృద్ధి చెందాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోనిర్వాహకులు కిషన్, సమత, ఆకునూరి సత్యనారాయణ చారి ,బాలకృష్ణ, వెన్ను లోకేష్, రజిత. కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



**కల్వకుర్తి, జనవరి 20 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాఘ శుద్ధ విదియను పురస్కరించుకొని మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజామున అభిషేకం అనంతరం కుంకుమార్చన నిర్వహించారు. భగవద్గీత, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. అనంతరం సామూహిక కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు దంపతులు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులకు లక్కీ డీప్ నిర్వహించి పదిమంది మహిళ భక్తులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు పలు సూచనలు చేశారు. అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్, వనిత క్లబ్, అవొప సభ్యులు పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చురామకృష్ణ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్, పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, గుబ్బ ఈశ్వరయ్య,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందేరవి, అప్పాయిపల్లి శ్రీనివాస్, కల్మిచర్ల గోపాల్, కల్మచర్ల రాఘవేందర్, శోభన్ బాబు, ఆంజనేయులు, దాచేపల్లి మనోహర్, గుగిల్ల శంకర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, గోవిందు మౌనిక, గోవిందు సంతోష్ తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వీఎన్ఆర్ పార్క్ స్థలాన్ని కాపాడి ప్రజా వినియోగంలోకి తేవాలి : ఆకుల సతీష్






**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం) :** నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి నందు సర్వే నెంబరు 142,నుండి 144 వరకు సుమారు 3 ఎకరాల వీఎన్నార్ పార్క్ స్థలం గత ప్రగతి నగర్ గ్రామపంచాయతీ సమయం నుంచి అభివృద్ధి చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం 5 కోట్ల రూపాయలు వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేశారు. 2023 సెప్టెంబర్ 15వ తేదీన సీలింగ్ భూమి కాదు మా పట్ట భూమి అంటూ స్పీడు విద్యుత్ సంస్థ రాత్రికి రాత్రే పార్కు స్థలాన్ని మొత్తం కబ్జా చేసుకుని పెన్సింగ్ వేయడమే కాకుండా ఈ స్థలంలో షాపుల నిర్మాణం అనుమతుల కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ తరుణంలో సీలింగ్ భూమి పార్కుగా రూపాంతరం చెందింది కాబట్టి పార్కు స్థలాన్ని కాపాడాలని దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించడమే కాకుండా ఏడి సర్వే చేసి రక్షించడానికి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 1973 ల్యాండ్ సీలింగ్ యాక్ట్ లో భాగంగా సర్వే నెంబరు 142, 143, 144 లో బాచుపల్లి పిఎనచవతీతీచర్ కాలేజ్ పక్కనే స్థలంలో సీలింగ్ భూమి ప్రభుత్వానికి 16 వేల గజాలు రావడం జరిగింది. సీలింగ్ భూమి కానీ మిగతా స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసుకొని, పార్క్ గా ఉన్న స్థలం కూడా మాదే అని గత బిఆరచవతీతీచస్ ప్రభుత్వంలో అప్పటి ఆర్డీవో తప్పుడు ఉత్తర్వులు సర్వే రిపోర్ట్ ఆధారంగా పార్కు స్థలాన్ని అప్పటి బీఆరచవతీతీచస్ మేయర్ భర్త, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో రాత్రి స్థలాన్ని కబ్జా వేసి స్పీడ్ విద్యుత్ సంస్థ బెన్సింగ్ వేశారు. దీనిపై గతంలోనే కలెక్టర్ కు ప్రభుత్వానికి చెందిన పార్క్ స్థలం సీలింగ్ భూమిని మళ్లీ రికార్డులు పరిశీలించి సర్వే చేసి సీలింగ్ భూమి విఎనచవతీతీచర్ పార్క్ స్థలాన్ని కాపాడాలని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీవాలి కాలంలో దీనిపై హైడ్రాకు కూడా పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశామని కానీ ప్రస్తుత కమిషనర్ ఈ పార్క్ స్థలంలో స్పీడ్ విద్యుత్ సంస్థ చెట్లను నరికి వేయడమే కాకుండా షాపులో ఏర్పాటు చేస్తున్న కూడా సహకరిస్తున్నారని, అంతే కాకుండా నిజాంపేట్ మేయర్ భర్త సహకారంతో ఇంటి నెంబర్ తీసుకోవడానికి, అనుమతులకు ప్రయత్నం చేస్తున్నారు. సీలింగ్ భూమి పార్క్ స్థలాన్ని సర్వే చేసి గుర్తించడమే కాకుండా, పార్కును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ఈశ్వర్ రెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పైకి ట్రాక్టర్ దూసుకెళ్లడంతో మృతి



**కొడంగల్, జనవరి,20(నినాదం) :** వ్యక్తి పైకి ట్రాక్టర్ దూసుకెళ్లడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలోని ఐనన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం ఐనన్ పల్లి గ్రామానికి చెందిన పకీరప్ప మంగళవారం అల్లుడు ఆనంద్ తో కలిసి గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో కరిగెట పనులు కొనసాగిస్తున్నారు.పనులు కొనసాగిస్తున్న క్రమంలో ట్రాక్టర్ కరిగెట లో ఇరుక్కుపోగా, ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు బెల్టు అవసరం ఉండగా,మృతుడు పకిరప్ప బెల్టు తీసుకుని వచ్చాడు.కరిగెట లో ఇరుక్కుపోయిన ట్రాక్టర్ ను బయటకు తీసేందుకు నీటిని తీస్తుండగా అల్లుడు అరవింద్ నిర్లక్ష్యం తో ట్రాక్టర్ ను రివర్స్ తీస్తుండగా ఒక్కసారిగా పకిరప్ప పైకి దూసుకెళ్లింది.దీంతో పకీరప్ప అక్కడికక్కడే మృతిచెందాడు.భర్త మృతిపట్ల అనుమానముందని మృతుడి భార్య రాములమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఘోరం

**కన్న తల్లిపై కత్తితో దాడి చేసిన కొడుకు**

**తనయుడి చేతిలో తల్లి హతం**



**జవహర్ నగర్, జనవరి 20 (నినాదం):** తనయుడి చేతిలో తల్లి హతమైన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తల్లితో సహజీవనం చేస్తున్న ఓ వ్యక్తిపై ఆమె కుమారుడు కోపం పెంచుకొని ఆమె మృతికి కారణమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ నగర్ లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం జవహర్ నగర్ లోని విగ్నేశ్వర కాలనీలో పొట్టోల్ల రజిని (40) ఇద్దరు కుమారులు కుమార్తెతో కలిసి జీవనం సాగిస్తున్నారు. జమీల్ (38) అనే వ్యక్తితో రజని గత కొంతకాలంగా సహజీవనం చేస్తుంది. ఇది ఆమె చిన్న కుమారుడైన రాజుకరణ్ (24) కు నచ్చకపోవడంతో జమీల్ పై కోపం పెంచుకున్నాడు. ఇటీవల రాజ్ కరణ్ దొంగతనాలు చేస్తున్నాడని జమీల్ పోలీసులకు అప్పజెప్పడంతో అతనిపై మరింత కోపం పెంచుకొని జమీల్ ను ఎప్పటికైనా అంత మొశీదించాలని అదును కోసం వివేచి చూశాడు. ఇట్టి విషయాన్ని రాజ్ కరణ్ స్నేహితులైన కృష్ణ, సోయబ్, సోయల్, మాణిక్ లకు తెలిపాడు. ఈనెల 13న తల్లి రజిని జమీల్ ను రాజ్ కరణ్ తన ఇంటికి పిలుచుకున్నాడు. జమీల్ రాజ్ కరణ్ స్నేహితులతో కలిసి మద్యం సేవించారు. మిత్రులతో పన్నాగం వేశారు. జమీల్ ఇంటికి వెళ్తానని బయటకు రాగా రాజు కరణ్ స్నేహితులతో కలిసి దాడికి పాల్పడ్డాడు. జమీల్ ని కొట్టవద్దని రజిని మధ్యలోకి వచ్చి గొడవను సద్దు మనిగేలా చేయగా ఈ క్రమంలో రాజ్ కరణ్ జమీల్ ను చంపాలని ఇంట్లో నుంచి కత్తిని తీసుకువచ్చి విసిరివేయగా గురితప్పి రజిని కంటి పై పడగా ఆమెకు తీవ్ర గాయం అయింది. ఈ మేరకు రజిని నీ దగ్గరలోని ఓ ప్రైవేటు దావకానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని గాంధీ దావకానకు తరలించారు. ఈనెల 17న రజని చికిత్స పొందుతూ మరణించిందని వైద్యులు తెలిపారు. రజిని మృతికి కారణమైన రాజు కరణ్, కృష్ణను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మరో ఇద్దరు పరారీలో ఉండగా వారికోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

**ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్టీ, ఎఫ్ఎస్టీ స్టాటిక్ సర్వైలెన్స్ టీంల పాత్ర అత్యంత కీలకం**

**జిల్లా కలెక్టర్, బి చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి జనవరి 20(నినాదం) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్టీ, ఎఫ్ఎస్టీ (ఫ్లయింగ్ స్క్వాడ్) స్టాటిక్ సర్వైలెన్స్ టీంల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్, బి చంద్ర శేఖర్ అన్నారు . మంగళవారం ఆయన ఉదయా దిత్య భవన్ లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి ,ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభక వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకో వాలని అన్నారు.చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎఫ్ఎస్టీ బృందాలు క్షేత్రస్థాయిలో చురుకుగా తిరుగుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు.బృందాల నిర్వాణ?బాధ్యతలు ఎలా నిర్వహిస్తారు?డబ్బు, మద్యం పట్టుబడితే ఎలా సీజ్ చేస్తారో ఆయా బృందాలను అడిగి తెలుసుకున్నారు .మున్సిపల్ ఎన్నికల హ్యాండ్ బుక్ ఒకటి పది సార్లు చూసు కొవాలని,అవసరమైతే మున్సిపల్ కమిషనర్ సలహాలను తీసుకొవా లన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఏవైనా సమస్యలు ఉంటే గ్రూప్ ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ఎన్నికలలోరాజకీయ పార్టీలకు సహాయం చేసిన ,ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయి అప్రమత్తతతో పనిచేస్తుందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతను బలోపేతం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు. కలగకుండా చూడాలని, పెళ్లిళ్ల సమయంలో, ఆస్ప త్రికి వెళ్లే వారి సమయంలో ఉదాసీనతతో వ్యవహరించాలని, నగదు, మద్యం పట్టుబడితే వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు . విధులను పారదర్శంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, జెడ్పిసిఈఓ బి .శ్రీనివాసరావు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు హాజరయ్యారు.

## జనసేన పార్టీలో చేరిన నాగేంద్రబాబు



**జవహర్ నగర్, జనవరి 20 (నినాదం):** జవహర్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ నాగేంద్రబాబు మంగళ వారం జనసేన పార్టీలో చేరారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ రంగారెడ్డి జిల్లాల జనసేన పార్టీ నాయకుల సమావేశంలో పాల్గొని జనసేన పార్టీలో చేరిన నాయకులు పార్టీ సభ్యులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసేన రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని తెలంగాణలో కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేంద్రబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులలో పవన్ కళ్యాణ్ తో మాత్రమే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్ వెంట నడిచి అండగా నిలవాలని కోరారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయాల వైపు దృష్టి సారించి స్థానిక ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర బాబుతో పాటు 50 మంది జనసేన పార్టీలో చేరారు.

# భూపాలపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం..

**బైక్ యాక్సిడెంట్‌లో ఇద్దరు స్నేహితుల దుర్మరణం**





**మల్హార్ జనవరి 20 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం రుద్రారం గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం. బస్వాపూర్ వైపు నుండి కొయ్యూరు వైపు బైక్ పై వెళ్తున్న రాజు, వంశీ, వినోద్ అనే ముగ్గురు యువకులు.రుద్రారం గ్రామం చిగురుపల్లి వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది . ప్రమాదంలో మల్హార్ మండలం కిషన్ రావుపల్లి గ్రామానికి చెందిన ఉప్పుమల్ల రాజు 25, మహాముత్తారం మండలం పోలారం గ్రామానికి చెందిన బట్టు వంశీ (25) అక్కడికక్కడే చనిపోగా, మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన వాంకుడోత్ వినోద్ తీవ్రంగా గాయపడ్డారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 21 జనవరి 2026


## ఖమ్మం స్తంబాద్రి హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాలు మార్పిడి విజయవంతం.



**ఖమ్మం, జనవరి 20(నినాదం):** ఖమ్మం నగరంలో ఉన్న సంబద్రి హాస్పిటల్లో నూతనంగా రోబోటిక్ మోకాలు మార్పిడి విజయవంతంగా సిబ్బంది నిర్వహించారు. సోమవారం ఆస్పత్రిలో నిర్వహించిన మోకాలు మార్పిడి సిబ్బంది విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్.డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ సారధ్యంలో జరిగిన మొదటి రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ విజయవంతం కావడంతో ఖమ్మం నగరంలో ఉన్న డాక్టర్లు ఘనంగా అభినందించారు.

## మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేస్తాం

### -జిల్లా అధ్యక్షులు నాగంవర్షిత్ రెడ్డి



**మిర్యాలగూడ జనవరి 20 (నినాదం) :** మిర్యాలగూడ మున్సిపాలిటీలో బిజెపి జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం బృందావన గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీతో పొత్తు లేకుండా 48 వార్డుల్లో తమ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బూత్ కమిటీలను ఏర్పాటు చేసి అన్ని బూతులలో సమన్వయం చేసేందుకు నాయకులంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సేవ ముసుగులో ఈ ప్రాంత ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఆయన నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. ఎమ్మెల్యే గారడి విద్యలతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను విడుదల చేయించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఓట్లు దండుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. లక్ష్మారెడ్డి తన కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ పదవి కట్టబెట్టేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారని. ఇది ప్రజలు గమనిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంల నల్లగొండ ఇన్చార్జి ఉదయ ప్రసాద్, కర్ణాటీ ప్రభాకర్, రాయపూడి ఆశాలత, చిలుకూరు శ్యాము, పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్ తదితరులున్నారు

## మహాదేవపూర్ రేంజ్ పరిధిలో పులుల గణన సర్వే



మహదేవపూర్ జనవరి 20, (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్అటవీ శాఖ రేంజ్ పరిధిలోని 5 సెక్షన్లు 20 బీట్ల పరిధిలో అఖిలభారత పులులఅంచనా 2026 సర్వే అధికారికంగా ప్రారంభమైనట్లు మహాదేవపూర్ అటవీశాఖ రేంజ్అధికారి రవి తెలిపారు. అటవీశాఖ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, స్వచ్ఛందసేవకుల సహకారంతో మొదటి మూడు రోజులపాటు ట్రైల్ పద్ధతిలో మాంసాహార జంతువులుమరియు పెద్ద శాకాహార జంతువుల సర్వే నిర్వహిస్తారని అన్నారు. 2,3రోజులపాటు ట్రాన్సక్ట్ లైన్ విధానంలో జీవవైవిద్యం, శాఖాహార జంతువులజనాభా, అడవుల ఆరోగ్యం వంటి అంశాలపై సమాచారం సేకరిస్తారని, అంతేకాకుండాట్రాక్ అండ్ సైన్స్ వంటి శాస్త్రీయ పద్ధతుల ద్వారా కూడా సర్వేకొనసాగిస్తారని వివరించారు. ఈ సర్వే ద్వారా పులుల సంఖ్య ఇతర వన్యప్రాణులఉనికి అడవి జీవవైద్యం జీవావరణ పరిస్థితిలపై శాస్త్రీయ సమాచారంసేకరించవచ్చని ఈ సర్వేతో భవిష్యత్తులో పులుల సంరక్షణ అడవుల అభివృద్ధివన్యప్రాణి రక్షణ చర్యలకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి



మిర్యాలగూడజనవరి 20 (నినాదం ):మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని బి శ్రీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు మంగళవారం ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ6 వ వార్డుబిఇందిరమ్మ కాలనీ బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గిరిజన బిడ్డ,ఉన్నత విద్యావంతులు భూక్య రాంబాబు ని అత్యదిక ఓట్ల మెజారిటితో గెలిపించాలని మాజీ కౌన్సిలర్ సాధినేని ప్రవంతి శ్రీనివాస రావు అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ వార్డు అధ్యక్షులు సుంకోజు మురలిచారి, పులిపలుపుల శ్రీనివాస్ గౌడ్, షేక్ ఫయాజ్, మెరుగు రాజు యాదవ్, వెంకటేశ్వర్లు,యాదగిరి రాజు,రామాచారి,వర్కాల సురేష్,సుధాకర్, నాగేశ్వర రావు, వెంకన్న,కావలి వెంకన్న,ఇస్లావత్ రమేష్ నాయక్,ఇక్బాల్,మోహన్ రెడ్డి,రమేష్ చారి,రఘురామయ్య, మహిళ విభాగం నాయకులు కవిత, మంజుల, పుష్ప, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి,అనంతమ్మ, పద్మ, అఖిల, అండాలు, అంజమ్మ, మణెమ్మ, నాగమణి , లలిత, శ్రావణి, అరుణ మరియు యూత్ నాయకులు, కార్మిక నాయకులు, కాలని పెద్దలు, ప్రజలులి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన

**కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలి**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు మార్పు వెనక్కి తీసుకోవాలి**

**డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారె డిమాండ్**



**దమ్మపేట, జనవరి 20(నినాదం):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో మహాత్మా గాంధీ పేరుతో నడుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కోట్లాది గ్రామీణ పేదల ఉపాధి హక్కులను హరించడానికి ప్రయత్నిస్తోం దని నిరసిస్తూ, మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మరియు అశ్వరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఆదినారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ,ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ నిర్ణయంతో మరియు డీసీసీ ఆదేశాల ప్రకారం ఈ నెల 20 నుంచి 30 తేదీ వరకు అన్ని గ్రామపంచాయితీలలో యథావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని, అలాగే బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబి-జిఆర్ఏఎంజి విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ప్రతి గ్రామపంచాయితీలో తీర్మానాలు చేయాలని పిలుపునిచ్చారు. 2005 సంవత్సరంలో సోనియా గాంధీ, డా.మన్మోహన్ సింగ్ పేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారని, కానీ నేడు మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె జారె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ప్రజల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అందువల్ల ప్రతి గ్రామపంచాయితీ నుంచి తీర్మానాలు స్వీకరించనున్నట్లు తెలియజేస్తూ, సర్పంచులు, వార్డు సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, ఉప సర్పంచ్ అంగోతు శ్రీను, టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు, దమ్మపేట కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కాక రమేష్, గ్రామపంచాయతీల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫ్యానుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**మునుగోడు ,జనవరి 20( నినాదం):** ఓ యువకుడు ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఈ సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం : మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామానికి చెందిన, బాలగోని శ్రీనివాసు తండ్రి నరసింహ, వయసు (50) కులం గౌడ్, వృత్తి రియల్ ఎస్టేట్, వ్యాపారి అతనికి ఇద్దరు కుమారులు కలరు. పెద్ద కొడుకు బాలగోని పవన్ కుమార్ తండ్రి శ్రీనివాసు( 27 )సంవత్సరాలు వృత్తి పశువుల దాన షాపు, రెండవ కుమారుడు బాలగోని సాయికుమార్ తండ్రి శ్రీనివాసు (18) వృత్తి స్టూడెంట్. ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ లో గోమాత పశువుల దాన షాపు ఉన్నది. ఆ షాపు దగ్గరకి శ్రీనివాస్ భార్య, బాలగోని స్వప్న వెళ్లడం జరిగింది. అప్పుడు ఫస్ట్ ఫ్లోర్ లో బాలగోని పవన్ కుమార్ ఒక్కడే ఉన్నాడు. తరువాత మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో శ్రీనివాస్ భోజనం చేయడానికి ఇంటికి వచ్చి తలుపులు కొట్టగా లోపల ఉన్న పవన్ కుమార్ ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో ఇంటి పక్కన ఉంటున్న ఎట్టగోని జంగయ్య తండ్రి యాదయ్య (50) వ్యక్తి సహాయంతో తలుపులు గట్టిగా గొట్టగా తలుపులు తెరుచుకున్నాయి. ఇంటి హాల్ ఉన్న ఫ్యాన్ కు బెడ్ షీట్ తో పవన్ ఉరి పెట్టుకొని వేలాడుతూ కనిపించాడు కిందికి దించి చూడగా అప్పటికే చనిపోయాడు. ఇట్టి విషయం పోలీసులకు తెలుపగా వారు వచ్చి చూసి తండ్రిని వివరాలు అడగగా గతంలో నా కొడుకు ఆన్లైన్లో బెట్టింగ్ లో, డబ్బులు పెట్టి అప్పులు చేశాడని ఆ విషయం మాకు తెలియగా అప్పులు కట్టి మరొకసారి ఆన్లైన్లో బెట్టింగ్గు జోలికి వెళ్లకుండదని వెళ్లి డబ్బులు పెట్టవద్దు కొడుకా అని చెప్పామని, మరల ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పెట్టి అప్పులు చేసి ఉంటాడని ఇట్టి విషయం మాకు తెలిస్తే తిడతామని మానసిక ఆందోళన గురై ఆత్మహత్య చేసుకునాడని తెలిపారు. మా కుమారుని మరణం పై మాకు ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గ్రామల అభివృద్ధి సర్పంచ్‌ల బాధ్యత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :** గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి సర్పంచ్ ల బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, టిజిఐఆర్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, మాస్టర్ ట్రైనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, హరికిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ సర్పంచీల శిక్షణలో భాగంగా నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు మొదటి విడత, ఫిబ్రవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు రెండవ విడత, 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు మూడవ విడత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సర్పంచీలు పంచాయతీ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచీలదే అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమన్నారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో



పరిపాలన సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మల్లేశం, శ్రీనివాస్, ప్రసాద్, మండల పంచాయతీ అధికారులు శ్రీనివాస్, సాయిరాం, మండలాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల్లో బీఆర్ఎస్‌పై విశ్వాసం ఉంది

**మంథని జనవరి 20 (నినాదం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మంథని మున్సిపాలిటీపై గులాబీజెండా ఎగురాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆశావాహులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ముందస్తు సన్నాహాక సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్లో మన అభ్యర్థుల గెలుపుకోసం కలికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టిగా పని చేస్తేనే విజయం సాధించగలమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఏ ఎన్నికలు జరిగినా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని, ఎవరి గెలుపు కోసమైనా ఒకే రకంగా పనిచేస్తామని అన్నారు. తనతో పాటు అందరూ సమానంగా పైకి రావాలని ఆకాంక్షిస్తానని, తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని, పలు ఎన్నికల్లో మన అభ్యర్థులకు గెలిపించుకుని వారి ఉన్నత పదవులు వచ్చేలా కృషి చేశామన్నారు. తనతో పాటు అందరూ గౌరవించబడాలనే ఆలోచనతో ముందుకు వెళ్తానన్నారు. అయితే ఈసారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం విశ్వాసం చూపిస్తున్నారని, ఓట్ల కోసం వెళ్తే గౌరవించే అవకాశం ఉందన్నారు. రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ మోసం చేసిన తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, మంథని ఎమ్మెల్యే ఐదు సార్లు



ఎమ్మెల్యేగా, మూడుసార్లు మంత్రిగా ఉండి రెండేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా యువత భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేసిన దాఖలాలు లేవన్నారు. మున్సిపాలిటి పరిధిలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పించిన దాఖలాలు లేకపోగా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఓ ఇండస్ట్రీ కూడా తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కేవలం మంత్రి ఉన్నాడని, అధికారంలో ఉన్నామనే ధీమా తప్ప ప్రజలు విశ్వసించే పరిస్థితులు లేవన్నారు. మంథని రక్షించబడాలంటే ప్రజలు బాగుండాలంటే ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే మున్సిపల్ బీఆర్ఎస్ చేతుల్లో ఉండాలని ప్రజల్లో చర్చ జరుగుతోందని, ఆ దిశగానే ముందుకు సాగి విజయం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్, జనవరి 20(నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల వాసవి మాత ఆలయంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండు వగా నిర్వహించారు, ఆర్యవైశ్యులు ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు ని



ర్వహించారు,మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పా ల్గొన్నారు, ఆలయ అర్చకులు వల్ల కొండ మహేష్ ప్రత్యేక పూజలు చేశారు, శ్రీ వాసవి మాత దేవాల యం లో చైర్మన్ చకిలం మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, కన్యక పరమేశ్వరి దేవి తన భౌతిక శరీరాన్ని త్యాజించి అగ్నిలో కలిసిపోయిన రోజు అని, వా సవి మాత తన నిజ స్వరూపమైన ఆదిపరాశక్తిగా ఆవిర్భవించిన రోజును సూచిస్తుంది అన్నారు . ఆమె త్యాగం వైశ్య ధర్మాన్ని తెలియజేస్తుందన్నారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### -దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 25



**మంథని జనవరి 20( నినాదం):** తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్)- 2026 ద్వారా 2026-2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 25 చివరి తేదని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, జనరల్ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటామన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి ఫోటో, సంతకం, అభ్యర్థి కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు, గత సంవత్సరం స్టడీ సర్టిఫికెట్, దరఖాస్తు రుసుం 100 రూపాయలుగా ఉంటుందని ఆయన వివరించారు.

## బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కార్యవర్గం నియామకం

### -అధ్యక్షునిగా బత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మోదుంపురం విజయ్



**మంథని, జనవరి 20( నినాదం)** బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లు మంగళవారం నియమించారు. మంథని మున్సిపల్ అధ్యక్షుడిగా గంగాపురి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ ను, ప్రధాన కార్యదర్శిగా స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ లను వారు నియమించి నియామక పత్రాలను అందజేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బిసి కులాలన్నిటిని ఐక్యం చేసి బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు కృషి చేయాలని వారు సూచించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంతకు ముందు వీరు కుల సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వీరిని నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి నూతన కమిటీని సమావేశం నిర్వహించి ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా బత్తుల సత్యనారాయణ, మోదుంపురం విజయ్ కుమార్ లు మాట్లాడుతూ బీసీ కులాలన్నిటిని సంఘటితం చేసేందుకు ప్రయత్నం చేస్తామని, సంఘం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తామని వారు హామీ ఇచ్చారు, తమను నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలు కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సమ్మక్క జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు..

### - చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్, జనవరి 20(నినాదం):** సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చే భక్తులకు ఇ బ్బందులు కల్గకుండాఅన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రదేశం వద్ద మా నేరు తీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు వసతి, మంచినీరు, స్నానపు ఘ ట్టాలు, దేవతల గద్దెల క్యూ లైన్లు ఏర్పాట్లను పరిశీ లించిన అనంతరం జాతర ప్రదేశం వరకు 1 కోటి రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక నా యకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ,నీరుకుల్ల తో పాటు నియోజకవర్గంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు చోట్ల రూ.ఒక కోటి చొప్పున తారు రోడ్లు నిర్మించామని తెలిపారు. నీరుకుల్ల సమ్మక్క జా తరకు దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 21
జనవరి 2026


## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

### -డా. మేధరమెట్ల అనిల్‌కుమార్



**ఖమ్మం ప్రతినిధి జనవరి 20 (నినాదం):**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలిసా రిగా ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను ఖమ్మం నగరంలోని స్తంభాద్రి హాస్పిటల్‌లో ప్రముఖ సీనియర్ రోబోటిక్ ఆర్థో పెడిక్ సర్జన్ డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్తాంభద్రి హాస్పిటల్ లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్వారి గూడెంకు చెందిన పి. కోటేశ్వరి (55) అనే మహిళకు ఇంపోర్టెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. రోబోటిక్ సర్జరీ ద్వారా తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి, త్వరిత గతిన కోలుకునే అవకాశం వంటి అనేక ప్రయోజనాలు రోగికి కలుగు తాయని, లాభాపేక్ష లేకుండా ఆధు నిక వైద్య సాంకేతికతను గ్రామీణ, పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ రో బోటిక్ సర్జరీని స్తంభాద్రి హాస్పిటల్ కు తీసుకు రావడం జరిగిందని తె లిపారు. ఈ సమావేశం లో న్యూరో సర్జన్ డాక్టర్ గట్టివే సురేష్, యూరా లజిస్ట్ డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర, కార్డియాలజి స్ట్ డాక్టర్ పీర్ల హర్ష తేజ, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కృష్ణ సుమంత్ లు మాట్లాడుతూ. ...ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి సారిగా ఈ తరహా ఇంపోర్టెడ్ రో బోటిక్ మోకా లి మార్పిడి శస్త్ర చికిత్స జరగడం మంచి పరిణామం అని, ఇకపై ఇలాంటి అత్యాధునిక రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్సల కోసం ఖమ్మం జిల్లా ప్రజలు మహా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, అత్యు న్నత వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోగి ఆరో గ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని, త్వరలో డిశ్చార్జ్ చేయను న్నట్లు వెల్లడించారు. మహానగ రాలకు దీటుగా ఈ సర్జరీని ఖమ్మం లోనే నిర్వహిస్తున్నందుకు ఉమ్మ డి ఖమ్మం జిల్లా ప్రజలు సద్విని యోగం చేసుకోగలరని వారు తెలి యచేసారు.ఈ సందర్భంగా డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్‌తో పాటు స్తంభాద్రి హాస్పిటల్ వైద్య బృందాన్ని పలువురు అభినం దించారు.

## గని పై మహిళా కార్మికులకు రెస్ట్ రూమ్స్ ఏర్పాటు చేయాలి



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 20 (నినాదం):**
సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 ఏరియా పరిధిలోని వకీల్ పల్లి మైన్‌లో విధులు నిర్వహించి మహిళా కార్మికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా రెస్ట్ రూమ్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జీఎం ఆఫీసులోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు సంఘం ఏఐటి యూసి యూనియన్ తో యాజమాన్యం స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించింది. ఏరియా పరిధిలోని వివిధ మైన్స్, డిపార్ట్మెం ట్స్, సెక్షన్స్ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యూని యన్ నాయకులు ఏరియా జీఎం బంది వెంకటయ్యతో ప్రస్తావించారు. ప్రధానంగా వకీల్ పల్లి మైన్ లోని కంటిన్యూస్ మైనర్(సీఎం సెక్షన్)సెక్షన్ లో కార్మికుల షిఫ్ట్ టైమింగ్స్ మార్చాలని, ఏరియా వర్క్ షాప్ లో గేటు వద్దనే మ్యాన్వేను ఏర్పాటు చేయాలి, క్యాంటిన్ లో వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఏరియా స్టోర్ లోని షెడ్స్ లో వేడిని తగించేందుకు టర్బో వెంటిలేటర్స్ ఏర్పాటు చేయాలని, ఓసీపీ-3 కృషి భవన్ వద్ద గల రెస్ట్ హాల్, సైకిల్, కార్ పార్కింగ్ షెడ్స్ ని విస్తరిం చాలని, ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెం ట్స్, సెక్షన్స్ లో కార్మికులు, ఉద్యోగులకు సరిపడా పీపీఈ కిట్స్ అందుబాటులో ఉంచాలని, మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఏడు సంవత్సరాలకు ఎస్ఎల్పీ ప్రమోషన్స్ ఇవ్వాలని, ఓసీపీ-3 సీహెచ్పీ లో డస్ట్, బూడిద నివారించుటకు వాటర్ పాండ్స్ ఏర్పాటు చేయాలని తద్వారా కోల్ క్వాలిటీ పెంచే విధంగా కృషి చేయాలని, టెండల్ ప్రమోషన్స్ కల్పించాలని, 6సీహెచ్పీ లోని జీవల్ బంకర్ లో వెంటిలేషన్ పెంచాలని, ఓసీపీ-3 ఫేస్-2 సీహెచ్పీ లో విధులు నిర్వహిస్తున్న ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్, ఈఅండ్ ఎం సూపర్వైజర్స్, కన్వేయర్ ఆపరేటర్స్, జనరల్ అసిస్టెంట్స్ మ్యాన్ పవర్ ని పెంచాలని, ఓసీపీ-3 ఎస్ అండ్ డి సెక్షన్ లో ఉద్యోగుల రిటైర్మెంట్ రోజు ఫంక్షన్స్ నిర్వహణ కోసం రిటైర్మెంట్ ఫంక్షన్ షెడ్, జెట్ వాష్(హాట్ వాటర్) మిషన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్య లను ప్రస్థావించి జీఎం తో చర్చించారు. సానుకూలంగా స్పందించిన జీఎం ఏరియా లెవల్ లో పరిష్కారం అయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. కార్పొరేట్ లెవల్ సమస్యలను ఉన్నతాధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఏజీఎం(ఈ అండ్ ఎం) సుజన్ మెహ్రా, వకీల్ పల్లి మైన్ ఏజెంట్ నెహ్రూ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డీజీఎం(ఐఈడీ) చంద్రశేఖర్, డీజీఎం(వర్క్ షాప్) రాంరెడ్డి, డీజీఎం(ఫైనాన్స్) పాల్గొన్నారు.

## ఆవిష్కర్తలకు అండగా ఇన్నోవేషన్ పంచాయత్

### - తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈఓ మెరాజ్ ఫహీం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ విజయవంతమైన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని కరీంనగర్ ప్రాంతానికి విస్తరిస్తోందని తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సీఈఓ మెరాజ్ ఫహీం తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు వ్యవస్థాపకులను ఉద్దేశించిన ఈ కార్యక్రమం జనవరి 23న ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఐటీ టవర్ లో జరగనుందని తెలిపారు. పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్దిపేట మరియు కరీంనగర్ జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదికని, తమ ఆలోచన, ఆవిష్కరణ లేదా పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలు ఉన్న ఏ వ్యక్తికైనా, రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జనవరి 23న జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ , నమూనా అభివృద్ధి , వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్‌లను సులభతరం చేసే అవకాశం ఉంటుందన్నారు. అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరుస్తుందని, కాబట్టి, కరీంనగర్ చుట్టుపక్కల జిల్లాల నుండి వచ్చిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తి ఉన్న వారు, ఈ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మూడు చెక్కలపల్లిలో రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

### -గ్రామపంచాయతీ నిధులతో పనులు చేపట్టిన సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్



నల్లబెల్లి, జనవరి 20 (నినాదం):
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడు చెక్కలపల్లి గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ సోమవారం ప్రారంభించారు. గ్రామం నుండి ఊరు ముందు ప్రధాన రోడ్డు మీదుగా లైన్ తండా, టేకుల మేడారం వైపు వెళ్లే మార్గంలో ఉన్న మట్టి రోడ్డుపై పైపులు వేసి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే విధంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత దేవు నాయక్ , మాట్లాడుతూ, వర్షాకాలంలో రోడ్డు దెబ్బతిని గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు ప్రారంభించామని తెలిపారు. పైపులు వేసి నీటి పారుదల సక్రమంగా జరిగేలా చేసి, భవిష్యత్తులో రోడ్డుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రామానికి చెందిన రైతులు, కార్మికులు, విద్యార్థులు ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణం చేయాల్సి ఉండటంతో, పనులు పూర్తయితే రాకపోకలు మరింత సులభమవుతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. లైన్ తండా, టేకుల మేడారం ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా మారనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని అభివృద్ధి పనులను అభినందించారు. గ్రామ సంక్షేమానికి ఇలాంటి పనులు మరిన్ని చేపట్టాలని వారు కోరారు.

## రైతు ప్రయోజనాలకు అనుకూలంగా కంపెనీల యాజమాన్యం కృషి చేయాలి

### -కృప ఎంటర్ప్రైజెస్ యజమాని, యువరైతు బానోతు నాగేశ్వరరావు



**ఖమ్మం, జనవరి 20(నినాదం):**
సన్న కారు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ఆ విధంగా ఇరిగేషన్ కంపెనీలు ఉత్పత్తును తీసుకుని రావాలని యువ రైతు భానోత్ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం బెంగళూరు కంపెనీ పర్యటనలో భాగంగా కంపెనీ ప్రతినిధులతో... సుజయ్ ఇరిగేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మృత్యుంజయ, ఎండి, జయంత్ మరియు స్టేట్ కోఆర్డినేటర్, కెవిపి గౌడా లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పత్తి, మిర్చి, తదితర పంటలు సాగు చేస్తున్న రైతుల కు కావలసిన పరికరాల గురించి కంపెనీ ప్రతినిధులకు వివరించడం జరిగింది. అనంతరం కంపెనీ ప్రతినిధులు యువరైతు నాగేశ్వరావు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



**నల్లబెల్లి, జనవరి 20 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నల్లబెల్లి నాలుగో వార్డు నుంచి వార్డు మెంబర్‌గా పోటీ చేసిన కొండ్లె శ్రావణ్, ఐదో వార్డు కంటెస్టెడ్ మెంబర్ జక్కోజు సరోజనకృష్ణ, కొండ్లె రాజేష్, ఉడుత సాయి వంశీలు బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతోందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను కోరారు. నల్లబెల్లి మండల అభివృద్ధికి బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే విధానాల ప్రభావంతో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, మాజీ సర్పంచ్ నాన్నబోయిన రాజారాం, వైనాల వీరస్వామి, సట్ల శ్రీను, మేడిపల్లి రాజు గౌడ్, కొత్తపల్లి రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుర్చీలపైఅధికారులు కటిక నేలపై కూర్చుంటున్న అంగన్వాడీ టీచర్స్

### -వారి పాదరక్షలు కుర్చీలుగా మార్చిన అంగన్వాడీ టీచర్స్..



**మహబూబాబాద్, జనవరి 20 (నినాదం) :**
మహబూబాబాద్ ఐసిడిఎస్ కార్యాలయం ప్రతినెల ప్రాజెక్టుల మీటింగులు కొన్ని మండలాలకు నిర్వహించే కార్యక్రమం మంగళవారంనాడు సి డి పి ఓ కార్యాలయంలో ప్రాజెక్ట్ సమావేశంలో భాగంగా సుమారుగా 400మంది పైన అంగన్వాడి టీచర్స్ సమావేశానికి హాజరు కాగా, వేదికను అలంకరించినసంబంధిత మహిళ సూపర్వైజర్లు కుర్చీలలో ఆసీనులై సమావేశాన్ని నిర్వహిస్తూ ,ప్రాజెక్ట్ సమావేశానికి వచ్చినటువంటి అంగన్వాడి టీచర్ల కు కుర్చీలు కూడాఏర్పాటు చేయకపోవడంతో, ఆఫీసులో రాళ్లు రప్పలపై కటిక నేలపై చెట్ల కిందనీడలో సమావేశం సుమారుగా ఉదయం 10 గంటల నుండి మొదలుకొని పొద్దుందాక ఎండఉన్న చెట్ల కింద చాలీచాలని నీడతో సాయంత్రం సమయం వరకు నిర్వహించే(ప్రాజెక్టు కార్యక్రమం) అంగన్వాడీ టీచర్ల కు కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసేటటువంటి ప్రాజెక్ట్ కొరకు అంగన్వాడి టీచర్స్ జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్యక్రమం వద్దకు చేరుకోగా వేదిక పైన అమర్చిన కుర్చీలలో సూపర్వైజర్లు ఆసీనులై కార్యక్రమాన్ని కొనసాగిస్తుండడంతో సమావేశానికి చేరుకున్న అంగన్వాడీ మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటుచేయకపోవడంతో వచ్చిన వారంతా ఎండలోనే నేలపైన రాళ్లరప్పల మధ్యన , ఆకాశంనుండి ఎండ బాధిస్తున్న, అంగన్వాడీ మహిళలు వారి పాదరక్షణల పైన కూర్చున్నఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. సమావేశాన్ని నిర్వహించిన సంబంధితఅధికారినిలు వారి యొక్క తోటి మహిళలకు కూర్చోవడానికి కుర్చీలు, బయోటాయిలెట్స్, త్రాగడానికి నీరు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. సమావేశానికివచ్చిన మహిళలలో కొందరు మోకాళ్ళ నొప్పులతో ఉన్నవారు ఇంటివద్ద నుండి మడతకుర్చీలను తెచ్చుకొని కూర్చుండడంతో, సమావేశంలో అంగన్వాడీ మహిళల మధ్యకొందరు పైన ఇంకా కొందరు భూమి పైన కూర్చోవడంతో సమానత్వం కరువై తారతమ్యాలుదర్శనమిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారిక యంత్రాంగం మహిళలకు పెద్దపీటవెయ్యకపోయినా పర్వాలేదు కాని వారి యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరచకుండాకనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్నికోరడం జరుగుతుంది.

## నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి రాజీనామా

**నల్లబెల్లి, జనవరి 20 (నినాదం);** వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న బత్తిని మహేష్ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు తెలిపారు. కమిటీ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్ తీసుకుంటున్న నిర్ణయాలు సరైన ఆలోచన లేకుండా, ఏకపక్షంగాకొనసాగు తున్నాయని ఆరోపించారు. కమిటీ సభ్యుడిగా ఉన్న తనకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించి, సభ్యుల అభిప్రాయాలను పక్కనపెట్టి నిర్ణయాలుతీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ విధమైన వ్యవహార శైలి వల్ల కమిటీ ఉద్దేశ్యాలు నెరవేరడం లేదని భిప్రాయపడ్డారు.

## అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన



**దమ్మపేట, జనవరి 20(నినాదం):** దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముందుగా గండుగులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. గ్రామీణ యువతీ యువకులు విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కోటి 60 లక్షల రూపాయల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, అలాగే 80 లక్షల రూపాయలతో ఉపాధ్యాయుల సౌకర్యం కొరకు ప్రత్యేక గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, సర్పంచులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును బీజేపీ ప్రభుత్వం తొలగించడం అన్యాయమని నిరసిస్తూ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పేరాయిగూడెం పేటమాలపల్లి దొంతికుంట కాలనీల్లో 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ ప్రారంభించారు మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మహిళల గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా ఉపయోగ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కక్కిరాల రమేష్, రావు గంగాధర్ రావు, చిన్నశెట్టి యుగంధర్, ఎర్రా వసంతం, తదితరులు పాల్గొన్నారు.

## కాళికాదేవి ఆలయంలో రఘుప్రోలు శివశంకరాచార్యుల ప్రత్యేక పూజలు



**చింతపల్లి, జనవరి 20 (నినాదం)**
సాహతీరంగంలో విశేష ప్రతిభ కలిగిన జోగులాంబ గద్వాల జిల్లా, కొండెరు గ్రామ హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న తెలుగు పండితులు శివశంకరాచార్యులు మంగళవారం మండలంలోని కుర్మపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. "తెలుగు సాహిత్యంలో విశ్వబ్రాహ్మణ సాహితీవేత్తలు" అనే అంశంపై సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన శుభ సందర్భంగా కుర్మపల్లి గ్రామ ఇలవేల్పు జగజ్జనని కాళికాదేవి అమ్మ వారిని ఆయన దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరాచార్యులు కమిటీ సభ్యుల సమక్షంలో శివ శంకరాచార్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట మహేశ్ , సంఘ సేవకులు వారాల రామచంద్రం యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీకి శ్రీ విద్యానికేతన్ విద్యార్థిని ఎంపిక

**నల్లబెల్లి, జనవరి 20 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి నర్సంపేటలో ఇటీవల నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రగ్బీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని రామిని స్నేహిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి స్నేహితను పూలగుచ్ఛంతో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవి మాట్లాడుతూ, స్నేహిత గతంలో రెండుసార్లురాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచిందని తెలిపారు. ఈనెల 22, 23 తేదీలలో డోర్నకల్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లోఆమె పాల్గొననుందని చెప్పారు. ఈసారి జాతీయస్థాయిలోనూ రాణించిరాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలనిఆకాంక్షించారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్లసర్టిఫికెట్లు లభించి, భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలకుఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల స్నేహితఆనందం వ్యక్తం చేస్తూ, ఈసారి జాతీయస్థాయికి చేరుకోవడమే తన లక్ష్యమనితెలిపింది. ఈ కార్యక్రమంలో స్నేహిత తల్లిదండ్రులు రామిని వెంకటేష్, రచనలు పాల్గొనితమ కుమార్తె రాష్ట్రస్థాయిలో పాల్గొనడం గర్వకారణమని చెప్పారు. ఆమె జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి, ప్రిన్సిపాల్ మాడిశెట్టిసుధాకర్, పీఈటీ దేవేందర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తాం

### -జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం) :**
జిల్లాలోని గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. జిల్లా మొదటి మహిళా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె. హరిత మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలం జోడెన్ ఘాట్ లోని కొమురం భీం సమాధి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కొమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మ్యూజియం ను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన అలంకరణలు, చిత్రపటాలు, గిరిజన సంస్కృతికి సంబంధించిన చరిత్రను తిలకించి ఆదివాసీ నాయకులు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తామన్నారు. జోడెన్ ఘాట్ గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ కు ఆదివాసీలు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
21 జనవరి 2026




## పరీక్షల ఒత్తిడిని జయించాలి

### డాక్టర్ ప్రహసిత్

**భీమదేవరపల్లి, జనవరి 20 (నినాదం):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో ఉన్న పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిపై కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులు అనవసరమైన భయాలు, ఆందోళనలకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. మంచి మార్కులు సాధించాలంటే చదువుతో పాటు శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో సరైన ఆహారం తీసుకోవడం, సమయానికి నిద్రపోవడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, కెరీర్ ఎంపికలో ఏవిధంగా నిర్ణయాలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఒత్తిడి తగ్గించుకునేందుకు శ్వాస వ్యాయామాలు (బ్రీతింగ్ ఎక్సర్సైజ్‌లు) చేయించి ప్రాక్టికల్‌గా వివరించారు. అలాగే మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ప్రభుత్వం అందిస్తున్న టెలీ మానస్ 14416 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెహమాన్ పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లు పూర్తి

**ధర్మపురి ప్రతినిధి జనవరి 20 ( నినాదం )**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ధర్మపురిలో పర్యటించనున్న నేపథ్యంలో సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా పోలీస్ అధికారి అశోక్ లతో కలిసి పరిశీలించారు. జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో పరిశీలించారు. సభా వేదిక, విద్యుత్, ఇతర ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, నీడ సదుపాయాలు తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని మంత్రి, కలెక్టర్ ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ అశోక్ కుమార్ పలు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. సభను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు తగిన విధంగా ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. దాదాపు 350 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని ధర్మపురి సీఐ. రాం నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో ఎంఆర్ఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు



## చికిత్స పొందుతున్న బాధితుని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రెడ్డి



**మహేశ్వరం, జనవరి 20 ( నినాదం)**

మదారి రమేష్ తండ్రిని మాజీ కార్పొరేటర్ సురేఖ మామ రమేష్ తండ్రి హనుమంతు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రెడ్డి పరామర్శించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లిన ఆయన బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న చికిత్స వివరాలను వైద్యులు ఎమ్మెల్యేకు వివరించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే ప్రత్యేక వైద్య సేవలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, ప్రభుత్వం బాధితునికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న గల కారణాలను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆస్పత్రి సిబ్బందికి ఆదేశించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే, వైద్యులు సూచించిన అన్ని పరీక్షలు, చికిత్సలు నిర్భయంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాల గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. అవసరమైతే తన కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని చెప్పారు. ఎమ్మెల్యే పరామర్శతో బాధిత కుటుంబ సభ్యులు ధైర్యం పొందారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, కష్టకాలంలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మదారి రమేష్, మురుకుంట్ల అరవింద్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం)**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ నిధుల క్రింద మంజూరైన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. మారుమూల గ్రామాలలో రవాణా సదుపాయాలు మెరుగుపడే విధంగా రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు 100 శాతం అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించాలన్నారు. 10వ తరగతి, ఇంటర్ పరీక్షల కొరకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోదారుల సదస్సును సద్వినియోగం చేసుకోండి

### ఏ ఈ కామని కిషోర్...ఎలిగేడు మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**సుల్తానాబాద్, జనవరి 20 (నినాదం):**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని 33/ 11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవర ణలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒకటి వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వ హించబడునని సుల్తానాబాద్ ఏఈ కామని కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి టీజీఎస్ పిడి సిఎల్ విద్యుత్ వినియోగదారుల చైర్మన్ వేణుగోపాల చారి, టెక్నికల్ మెంబర్స్ దేవేందర్ రమేష్ ఇండి పెండెంట్ సభ్యుడు రామారావు తదితరులు పా ల్గొంటారని అన్నారు. ఈ సదస్సులో లోకల్ కోర్టు విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫర్లు మార్చడంలో వోల్టేజి హెచ్చుతగ్గులు డిస్ట్రిబ్యూ షన్ సిస్టం పెంపుదల లోపాలను ఉన్న మీటర్లను మార్చుటకు రాత పూర్వకంగా తమ ఫిర్యాదు చే యడానికి అవకాశం ఉందని అన్నారు. వినియో గదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల వసతులపై ఐటీడీఏ పీఓ ప్రత్యేక దృష్టి





### అధిక చలి నేపథ్యంలో విద్యార్థులకు షట్టర్లు పంపిణీ.. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై శ్రద్ధ వహించాలి.. మెనూ ప్రకారం భోజనం అందించి, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి... ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్...

**దమ్మపేట, జనవరి 20(నినాదం)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చదువుతోపాటు మంచి వసతి సమయానుకూలంగా మెనూ ప్రకారము భోజనము అందించడమే కాక అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పార్కలగండి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చలి విపరీతంగా పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా షట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకి చలి పెరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను సంబంధిత హెచ్ఎం వార్డెన్ గమనిస్తూ ఉండాలని, రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఘడియలు దగ్గర పడుతున్నందున ఉదయం, రాత్రిపూట స్టడీ అవర్స్ జరుగుతూ ఉండాలని, సబ్జెక్టులలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ పరీక్షలు దగ్గర పడుతున్నందున తప్పనిసరిగా విద్యార్థులు బాగా చదవాలని, సబ్జెక్టులలో ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లలు ఎవరు ఇండ్లకు వెళ్లకుండా చూడాలని, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వెంటనే వారిని తీసుకొని రావాలని అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ శాతం పిల్లలతోటే గడపాలని అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులతో కలిసి హాకీ క్రీడలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, హెచ్ఎం రవి, వార్డెన్ భాస్కర్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డీసీఎంను ఢీకొన్న స్కూటీ- వ్యక్తి మృతి

### ఆలూరు గేటు సమీపంలో ఘటన

**చేవెళ్ల జనవరి 20 (నినాదం):-**

డీసీఎంను స్కూటీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన . మంగళవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కు చెందిన విశ్వకర్మ అభిషేక్ తండ్రి వీరయ్య 19- 1-26 రోజున అను వ్యక్తి వికారాబాద్ వైపు నుంచి చేవెళ్ళ వైపు వస్తున్న డీసీఎం ను ఆలూరు గేటు వద్ద స్కూటీతో ఎదురు వెళ్లి ఢీకొన్నాడు. ఆలూరు గేటుకు సమీపంలో రాంగ్ రూట్లోకి వెళ్లి డీసీఎం కు ఢీ కొట్టి కిందపడి తలకు ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందినాడు.. స్థానికుల సమాచారం అందుకున్న చేవెళ్ల పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తెలిపారు.



## తమ్మారం దాడి ఘటనలో పదిమంది అరెస్ట్

### వివరాలు వెల్లడించిన కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ,జనవరి20(నినాదం):**



చట్టాన్ని ఉల్లంఘిస్తూ భౌతిక దాడులకు పాల్పడితే రౌడీ షీటర్ తో పాటు పిడి యాక్ట్ నమోదు చేయడం వంటి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం అని కోదాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. చింతలపాలెం పోలీస్ స్టేషన్ పరిధి తమ్మారం గ్రామంలో ఇద్దరు యువకులపై అదే గ్రామానికి చెందిన వారు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో 18 మంది నిందితులను గుర్తించామని, పదిమందిని అరెస్టు చేయగా మిగిలిన ఎనిమిది మంది పరారీలో ఉన్నట్లుగా తెలిపారు.గ్రామంలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

## బీఆర్ఎస్ బీ ఫామ్స్ ఇవ్వగలవా

### అటు ఇటు కాని మాటలు ఎందుకు
### కాలే యాదయ్య రాజకీయ వ్యభిచారి
### చేవెళ్ల ఎమ్మెల్యేకు బీఆర్ఎస్వీ నాయకుడి సవాల్

**చేవెళ్ల జనవరి 20 (నినాదం):-**



బీఆర్ఎస్ పార్టీ నుంచి బీ ఫామ్స్ ఇవ్వగలవా ఎమ్మెల్యే కాలే యాదయ్య అంటూ బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనపురం శశిపాల్ మండిపడ్డారు. తాజాగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లు అన్న ఆయన మాటలకు కోనపురం శశిపాల్ స్పందిస్తూ బీఆర్ఎస్ పార్టీలో ఉంటే పార్టీ కండువ కప్పుకొని చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ నుంచి బీ-ఫామ్స్ ఇచ్చి ఎన్నికల ప్రచారంలో ముందుండి గెలిపించు అప్పుడు నమ్ముతాము మీరు బీఆర్ఎస్ అని ఎద్దేవ చేశారు. అటు కాకుండా ఇటు కాకుండా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో చేరికలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అన్నడానికి ఆత్మగౌరవం అడ్డు రావడం లేదని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అంటే ఉద్యమాల పార్టీ బావితరాల హక్కులకోసం పోరాటాలు చేసిన పార్టీ అలాంటి పార్టీ అని చెప్పి రాజకీయ వ్యభిచారం చేస్తున్నావు అంటు తీవ్ర పదజాలలతో మండిపడ్డారు. నీ అక్రమ ఆస్తులను కాపాడుకోవాడానికి కాంగ్రెస్ పార్టీలో చేరి దోబుచులాడుతున్నట్లు ప్రజలు గమనిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నీకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల వంటి మండలాలో మీరు చేసిన దోపిడి బయటకు తీసి రోడ్డు మీదకు ఈడ్చుకు వస్తామన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులతో కలిసి వస్తాం నువ్వు నిజంగా బీఆర్ఎస్ పార్టీలో ఉంటే కండువ కప్పుకోని మాతో ముందు సాగు లేదంటే చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపాఫీస్‌ను ముట్టడిస్తామన్నారు.

## యువకులు క్రీడలతో పాటు విద్యా రంగంలో రాణించాలి

### క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి..సోయం వీరభద్రం







**దమ్మపేట, జనవరి 20(నినాదం):**

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో నాలుగు జిల్లాలకు నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ లో బహుమతుల ప్రధానోత్సవానికి అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం ముఖ్య అతిధిగా హాజరై చివరమ్యాచ్ లో క్రీడాకారులకు పరిచయం చేసుకోని మ్యాచ్ ని విక్షించి మూడవ స్థానంలో గెలుపొందిన పెద్దగొల్లగూడెం జట్టుకు తన తండ్రి కీర్తి శేషులు సోయం వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం 15,000 రూపాయలు నగధు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహభావం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు రెండిటిని సమానంగా స్వీకరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలు లో మట్టిలో మాణిక్యలు ఉన్నారని వాలీబాల్ ఆటలో ఎంతో క్రీడా నైపుణ్యం కలిగిన క్రీడాకారులున్నారని, క్రీడల్లో అద్భుతంగా రాణించే వారికి తప్పకుండా నా సహాయ సహకారాలు ఉంటాయాని, నేటి యువత క్రీడాలతో పాటు విద్యా రంగంలో రాణించి పేరు ప్రఖ్యాతలు తీసుకోని రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బిఆర్ఎస్ నాయకులు దారా యుగేంధర్, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావుల శ్రీనివాసరావు, పర్వతనేని ప్రసాద్, మాజీ సర్పంచ్ పాశం సుగుణ ప్రసాద్, సర్పంచ్ ఈశ్వర ప్రగడభూషణ్ క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం

**UK NGO, కృష్ణంరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు**

**ఉచితం మెడికల్ క్యాంపులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**మధిర, ఫిబ్రవరి 20 (నినాదం):** షుగర్ వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయటం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర పట్టణంలో UK స్వచ్ఛంద సంస్థ, కృష్ణంరాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా రోగులకు తెలియదని , పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని ఉచితం మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రసీద చిన్ననాటి నుంచి సేవా భావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీనటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహ సంబంధం ఉందని, కృష్ణంరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉంది వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు.యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణువద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు సమయం పడుతుంది కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఒరవడికి నాంది నినాదం

**కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా రమేష్**



**కోదాడ, జనవరి 20 (నినాదం):** నూతన ఒరవడి సృష్టిస్తూ ,పాఠకులకు అర్థమయ్యే విధంగా వార్తలుఅందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న నినాదం పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి అని అజ్మీర తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీరా రమేష్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను మంగళవారం ఆయన గ్రామంలో ఆయన ఆవిష్కరించారు. పేద వర్గాలకు బాసటగా అక్షర రూపంలో పత్రిక నిలబడుతుందని అన్నారు. పత్రిక భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

## యూత్ ఐడియాథాన్‌లో డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

- రైతుల కోసం 'ఫామ్ లింక్' యాప్ అభివృద్ధి
- ఏఐతో వ్యవసాయ మార్కెటింగ్‌కు కొత్త దారి
- వినూత్న ఆలోచనలకు ఐఐటీ ఢిల్లీలో ప్రశంసలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (హన్మకొండ):** పెండ్యాలలోని డీపీఎస్ వరంగల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక యూత్ ఐడియాథాన్ కార్యక్రమంలో తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఆదివారం ఐఐటీ ఢిల్లీలో థింక్ స్టార్టప్– సీబీఎస్ఈ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని చైర్మన్ వి. రవి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐడియాథాన్లో విద్యార్థులు మేధా పెండ్యాల, జోయా తహ్మీనా పాల్గొన్నారు. అధ్యాపకుడు కాసిపేట మనోజ్ రాజ్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'ఫామ్ లింక్' అనే ఏఐ ఆధారిత యాప్ను అభివృద్ధి చేశారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా మార్కెట్లతో అనుసంధానం చేసి, సరైన ధరలు పొందే అవకాశముంటుందని విద్యార్థులు వివరించారు. వినూత్న ఆలోచనతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్న ఈ ప్రాజెక్టు దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, నిపుణుల నుంచి ప్రశంసలు లభించాయి. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగ అభివృద్ధికి వినియోగించే దిశగా ఇది ఆదర్శంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ వి.రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్నారెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.






# నిక్కచ్చయిన కథనాలకు... నిలువుటద్దం నినాదం

**జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య.. అట్టహాసంగా నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ**

**జవహర్ నగర్, జనవరి 20 (నినాదం):** నిక్కచ్చి అయిన కథనాలకు నిలువుటద్దంగా నినాదం దినపత్రిక నిలుస్తుందని జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. నినాదం దినపత్రిక 2026 సంవత్సరపు క్యాలెండర్ ని ప్రముఖుల మధ్య మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ఆ పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటుంది అలాగే పత్రికల్లో నిక్కచ్చితనం నిజాయితీ నికార్సైన వార్తలు ఉంటేనే ఆ పత్రిక జనాదరణ పొందుతుందని అటువంటి మేలైన పత్రిక నినాదం దినపత్రిక అని కొని యాడారు. నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగించడం అభినందనీయమని అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలబడడం ఒక విధానమైన నినాదం పత్రికకే చెల్లిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన పత్రికారంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రగతి పథంలో ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. పత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర నిష్పక్షపాతంగా ఉండాలని తెలిపారు. నినాదం పత్రిక అంటేనే నికార్సైన జర్నలిజానికి చిరునామగా మారిందని నినాదం కొన్ని సంవత్సరాలుగా సంచలనాత్మకమైన కథనాలను ప్రచురిస్తూ సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తుందని అసలైన నికార్సైన వార్తలతోరాణించడంఅభినందనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిని కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచిపోయిన నినాదం పత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, నరసింహ, తూటి శ్రీనివాసులు, లక్ష్మణ్, శ్రీధర్, నినాదం పత్రిక జర్నలిస్ట్ పందిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురించడం నినాదం ప్రత్యేకత

**మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం)** సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని సేకరిస్తూ కూలంకషంగా ఆలోచించి నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురించడమే నినాదం పత్రిక ప్రత్యేకత అని బాచుపల్లి మాజీ సర్పంచ్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తెలిపారు. మంగళవారం బాచుపల్లి లోని ఏపీఎం కార్యాలయంలో ఆగం పాండు ముదిరాజ్ తన అనుచరులతో కలిసి నినాదం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై నినాదం దినపత్రిక నిరంతరం నిష్పక్షపాతమైన వార్తలను సేకరించి ప్రచురించాలని సూచించారు. ఏ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉండకుండా స్వయం ప్రతిపత్తితో అన్ని పార్టీల వార్తలను సమన్యాయంతో ప్రచురించడం నినాదం పత్రిక నిజాయితీకి నిదర్శనం అన్నారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక మరింత అభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యలపై దృష్టిని కేంద్రీకరిస్తూ ప్రత్యేక కథనాలను ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నినాదం దినపత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ సంజీవరెడ్డి, పాండు అనుచరులు రంజిత్, రాజేష్, బాలు, జయంత్, తదితరులు పాల్గొన్నారు.



## వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ ఫాంటసీ ఎంటర్‌టనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది.

NINADAM CINEMA

## బాబీ దర్శకత్వంలో చిరు తదుపరి సినిమా



ఓవైపు థియేటర్లలో 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్ర సందడి కొనసాగుతుండగా.. మరోవైపు చిరంజీవి తదుపరి చిత్ర పనులు చకచకా సాగిపోతున్నాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఈ సినిమా వచ్చే నెలలో లాంఛనంగా మొదలు కానుంది. మార్చి నుంచి చిరు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పుడీ చిత్ర కథాంశానికి సంబంధించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇది కూతురి సెంటిమెంట్‌తో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. దీంట్లో మలయాళ అగ్రహీరో మోహన్‌లాల్ ప్రత్యేక పాత్రలో అలరిస్తారని.. ఈ కథలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని తెలిసింది. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు.

## అలాగైతే స్పెషల్ సాంగ్స్ అయినా ఓకే: రష్మిక

వరుస సినిమాలతోనే కాదు.. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ఎప్పుడూ దగ్గరగా ఉంటారు నటి రష్మిక. తాజాగా ఆమె ఓ చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలిచ్చారు. తనపై వచ్చిన రూమర్స్, తన సినిమాల గురించి పలు విషయాలను పంచుకున్నారు.

"నేను 2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పని చేస్తున్నాను. ఎలాంటి భాషాపరమైన హద్దులు లేకుండా భిన్నమైన చిత్రాలను ఎంచుకుంటూ అలరిస్తున్నాను. ఇకపై కూడా అలానే ఉంటాను. అన్నిరకాల చిత్రాల్లో నటించాలని ఉంది. నేను హీరోయిన్‌ని. ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే నా పని. అందరికీ నచ్చే చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటా. అందుకే కమర్షియల్, లవ్ స్టోరీ, స్త్రీ ప్రాధాన్యం ఉన్న చిత్రాలు.. ఇలా అన్నీ అంగీకరిస్తాను. కొందరికి ప్రేమ కథలు ఇష్టం.. మరికొందరికి కమర్షియల్ చిత్రాలంటే ఇష్టం. వాళ్లందరి కోసమే వైవిధ్యమైన కథలను ఓకే చేస్తుంటాను"

"వ్యూస్‌తో డబ్బులు సంపాదించడం కోసం నెగెటివిటీ సృష్టించి కొందరు మనపై ఏదేదో రాస్తారు. వాళ్లకు నిజంగానే నాపై కోపం ఉండొచ్చు.. దానికి ఇంకాస్త యాడ్ చేసి రాస్తుంటారు. నిజాయతీగా చెప్పాలంటే అలాంటి వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. పోనీలే.. వాళ్లను కూడా బతకనీ అని వదిలేస్తా. ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ కామన్. అందుకే అందరి పైనా వార్తలు వస్తూనే ఉంటాయి. ఏదోఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుంది అని అనుకుంటా. కానీ, ఇప్పటివరకూ ఎవరూ మారలేదు. ఒకప్పుడు రూమర్స్ విని ఎంతో బాధ పడేదాన్ని. ఇప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నా. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదోఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నా" అని రష్మిక అన్నారు.

ఇక తన గురించి వచ్చే రూమర్స్‌లో ఒక దానిపై రష్మిక స్పష్టతనిచ్చారు. "ఇండస్ట్రీలో ఎక్కువ పారితోషికం తీసుకునే నటిని నేనే అని అందరూ అనుకుంటారు. అది అపోహ మాత్రమే. నేనేం హీరోని కాదు, ఎక్కువ తీసుకోవడానికి. అది నిజం అయితే బాగుండు అని నేనూ ఎదురుచూస్తున్నా.

నేను ప్రత్యేక పాటల్లోనూ నటించడానికి సిద్ధంగా ఉన్నా. కాకపోతే ఆ చిత్రంలో నేనే హీరోయిన్ అయి ఉండాలి. లేదంటే ఇండస్ట్రీలో ముగ్గురు దర్శకులు ఉన్నారు. వాళ్లు అడిగితే కచ్చితంగా లీడ్ రోల్ కాకపోయినా వాళ్ల సినిమాల్లో స్పెషల్ సాంగ్ చేస్తా" అని చెప్పారు. ఆ దర్శకులు ఎవరో మాత్రం ఆమె చెప్పలేదు.





## దృశ్యం-3 కోసం వెంకటేశ్ బిజీ

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్‌గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్‌బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ దృశ్యం–3 కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ దృశ్యం–3తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే దృశ్యం–3 మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్‌లో విడుదల కానుంది.



## దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787